

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 28-12-2025 పేజీలు : 22


## కనకమ్మ ఆలయంలో వైభవంగా తులసి దళార్చన



- ఆధ్యాత్మిక శోభతో అమ్మవారి ఆలయం
- వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు

2వ పేజీలో

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన సింహగిరి


➢ విద్యుత్ కాంతుల్లో ధగధగ ➢ఆధ్యాత్మిక కాంతులతో అప్పన్న కొండ ➢ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు ➢ భద్రత పై సీపీ ముందస్తు వ్యూహం



2వ పేజీలో

## పద్మనాభంలో చెరువు మాయం...?

⇨ మింగేస్తున్న భూ బకాసురులు.. ⇨ చెరువులను ఆక్రమించి లే అవుట్ వ్యాపారాల కోసం 40 అడుగుల అక్రమ రోడ్ల నిర్మాణం



2వ పేజీలో

## శంఖబ్రతబాగ్చీ కు డీజీ హెూదా...



6 లో

## విశాఖలో ఘనంగా 'శ్రామిక ఉత్సవ్..



2వ పేజీలో



- సిఐటియు 18వ జాతీయ మహాసభల సందర్భంగా వారం రోజుల ఉత్సవాలు

## మిషన్ 'జ్యోతిర్గమయ విజయవంతం..



- ట్రాన్స్‌జెండర్లకు జీవన మార్గం చూపిన విశాఖ పోలీసులు
- 20 మందికి ఉద్యోగాలు, 5 మందికి రుణాలు
- సీపీ మానవత్వం కి నిదర్శనం

(వార్త 3వ పేజీలో )

# పద్మనాభంలో చెరువు మాయం...?

- రైతుల కోసం అయితే 40 అడుగుల రోడ్డు ఎందుకుఅంటూ స్థానికులు ప్రశ్న
- రెవెన్యూ అధికారులు కనుసన్నల్లోనే ఈ బాగోతం
- అడుగడుగునా కబ్జాల కు వేదికగా నిలుస్తున్న పద్మనాభం మండలం



**పద్మనాభం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం తునివలస పంచాయతీలో సొంత వ్యాపార లబ్ది కోసం చెరువులను కబ్జా చేసిన ఘటన శనివారం వెలుగులోనికి వచ్చింది. తునివలస పంచాయతీలో నూతనంగా నిర్మించేటటువంటి లేఔట్ కోసం ఆర్ అండ్ బి రోడ్డు నుండి సర్వే నెంబర్ 70 లో వీరప్ప చెరువు, సర్వేనెంబర్ 19 లో కొత్తచెరువు, సర్వేనెంబర్ 4 లో కొండచెరువు లను కబ్జా చేసి సుమారు 40 అడుగుల వెడల్పుతో అక్రమ రోడ్ల నిర్మాణం జరుగుతున్నట్లు ఇప్పుడు మండలం లో పెద్ద చర్చనీయాసం అయ్యింది. ఆర్ అండ్ బి రోడ్డు నుండి నూతనంగా నిర్మిస్తున్న లే అవుట్ కు అనుకూలంగా ఈ 40 అడుగుల వెడల్పు గల రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. పూర్వం నుండి కొంతవరకు సుమారు 10 అడుగుల విస్తీర?ం గల రోడ్డు ఉండేదని, అది కూడా పొలాల వరకు ఉండేదని, కానీ ఉన్న పలం గా ఓ కీలక రాజకీయ నేత తన వ్యాపార అభివ ృద్ధి కోసం, తనకు రాజకీయంగా ఉన్న పలుకుబడిన ఉపయోగించి అక్రమంగా 40 అడుగుల వెడల్పు గల రోడ్డును నిర్మిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రైతుల మీద అంత ప్రేమ ఉన్నట్లయితే పూర్వం నుండి రైతుల పొలాల వరకు ఉన్నటువంటి సుమారు 12 అడుగుల విస్తీర?ం గల రోడ్డును నూతనంగా నిర్మిస్తే సరిపోతుందని, రైతుల కోసం సుమారు 40 అడుగుల వెడల్పు తో ఇంత పెద్ద రోడ్డు నిర్మాణం చేయటం హాస్యాస్పదంగా ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.సుమారు 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నటువంటి రోడ్డు వలన చాలా తక్కువ మంది రైతులకు మాత్రమే లబ్ధి కలుగుతుందని, రైతులబ్ది కన్నా పరుచూరి భాస్కరరావు కే ఎక్కువ లబ్ధి కలుగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. తన సొంత వ్యాపార లబ్ధి కోసం రైతుల పేరు చెప్పి ఇటువంటి కబ్జాలు చేయడం మానుకోవాలని స్థానికంగా ఉన్నటువంటి కొంతమంది ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పూర్వం నుండి రైతులు పండించినటువంటి పంటను మార్కెట్కు తరలించడానికి వీలుగా రెండు చెరువులు పైనుండి ఒక గట్టు ఉండేదని, కానీ ఇప్పుడు రాజకీయ వ్యక్తి వ్యాపార లబ్ధి కోసం మాత్రమే కొద్ది రోజుల క్రితం చెరువులను కబ్జా చేసి చాలా పెద్ద మొత్తంలో కల్వట్ల నిర్మాణం జరిగినట్లు చర్చకు వచ్చింది. తన వ్యాపార లబ్ది కోసం ఎటువంటి ఆటంకాలు లేకుండా జిల్లాస్థాయి నుండి రాజకీయ నాయకుల సహాయ సహకారాలు పుష్కలంగా ఉన్నట్లు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. మరీ ముఖ్యంగా మండలంలో ఉన్నటువంటి చాలా గ్రామాలలో కొన్ని వందల ఎకరాల రైతుల భూమికి సంబంధించి పండించిన పంటను బయటకు తీసుకొచ్చే మార్గం లేక, రైతులు చాలా ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని, అటువంటి రైతులు పూర్వం నుండి ఉన్న రాస్తా లలో రోడ్ల నిర్మాణం చేపడితే బాగుండేదని, కానీ ఇలా తక్కువమంది రైతులు ఉన్నటువంటి ప్రాంతంలో అది కూడా 40 అడుగుల వెడల్పు తో , అది కూడా రైతులకు ఉపయోగకరంగా ఉన్నటువంటి మూడు చెరువులను కబ్జా చేసి మరి రోడ్డును నిర్మించడం చూసి స్థానికులు ఆశ్చర్యపోయే పరిస్థితి నెలకుంది. ఏది ఏమైనప్పటికీ ఇలా చెరువులను కబ్జా చేసి, సొంత వ్యాపారాల అభివ ృద్ధి కోసం నిర్మిస్తున్నటువంటి రోడ్డు పనులను నిలిపేయాలనే వాదనలు వినిపిస్తున్నాయి.

**పద్మనాభం తహశీల్దార్ వివరణ..** పద్మనాభం మండలం తహశీల్దార్ కాకర ఆనందరావు తునివలస పంచాయతీలో అక్రమంగా చెరువులను కబ్జా చేసి నిర్మిస్తున్నటువంటి ఈ రోడ్డు నిర్మాణంపై వివరణ కోరగా... తునవలస గ్రామం లో నిర్మిస్తున్న రోడ్డు పనులను తాత్కాలికంగా నిలిపివేయమని ఆదేశాలు ఇవ్వటం జరిగిందని, సోమవారం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, చెరువులను కబ్జా చేసి అక్రమంగా రోడ్డు నిర్మించిన, కల్వర్టు లు నిర్మించిన ఉపేక్షించేది లేదని, తక్షణమే వాటిని తొలగించడం జరుగుతుందని వివరణ ఇచ్చారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన సింహగిరి



**సింహాచలం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఈ నెల 30 న నిర్వహించనున్న అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని,దక్షిణ కాశీగా విఖ్యాతిగాంచిన శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం భవ్యంగా అలంకృతమైంది. వైకుంఠాన్ని తలపించే విధంగా సింహగిరి ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోతోంది.వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం అత్యంత విశేషమైనదిగా భావించబడుతున్న నేపథ్యంలో,ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.విద్యుత్ దీపాలంకరణలతో వైకుంఠ సౌందర్యంవైకుంఠ ఏకాదశి వేడుకల్లో భాగంగా ఆలయ రాజగోపురం, ప్రాకారాలు, గాలి గోపురాలు మరియు కొండపైన ఉన్న ప్రధాన మార్గాలు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.రాత్రి వేళల్లో సింహగిరి మొత్తం వెలుగుల వర్షంలో మునిగిపోయి,సాక్షాత్తూ వైకుంఠాన్ని తలపించేలా దర్శనమిస్తోంది.పుష్పాలంకరణలో గర్భాలయం. ఉత్తర ద్వారంగర్భాలయం, ఉత్తర ద్వార మార్గాలు సువాసనలు వెదజల్లే స్వదేశీ పుష్పాలతో సుందరంగా అలంకరించనున్నారు.భక్తులు కనులారా ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.వైభవంగా ఉత్తర ద్వార దర్శనండిసెంబర్ 30వ తేదీ తెల్లవారుజాము నుంచే స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ అరుదైన, పవిత్ర దర్శనాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ప్రత్యేక క్యూ లైన్లు,బ్యారికేడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.ముక్కోటి ఏకాదశి ప్రాముఖ్యతముక్కోటి ఏకాదశి నాడు స్వామి వారిని దర్శించుకుంటే మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల అపార విశ్వాసం. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, ఆలయ నియమ నిబంధనలకు అనుగుణంగా దర్శనం చేసుకోవాలని దేవస్థాన అధికారులు విజ్ఞప్తి చేశారు.పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాట్లు చేస్తున్నారు.కొండపై ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా అలాగే భక్తుల బద్రత పై కూడా సీపీ ప్రత్యేక దృష్టి సారించారు.

# పశువుల షెడ్లు ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం ఎల్.వి. పాలెంలో పశువుల షెడ్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచడానికి పశువుల షెడ్ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఒక్కో పశు వు షెడ్ కు రూ.2 లక్షల వరకూ ఆర్థిక సాయాన్ని అందజేశామని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల్లో మొత్తం 112 షెడ్లకు రూ. 2.23 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు.. ప్రోత్సాహకాలు.. వినియోగించుకోవాలని రైతులను కోరారు. పశు గ్రాసాన్ని పెంచుకోవడానికి విత్తనాలు, ఎరువులపై నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బమ్మిడి ఉమ, లొడగల వెంకట్రావు, తమ్మిన అప్పలరాజు, లొడగల వెంకట రమణ, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘనంగా 'శ్రామిక ఉత్సవ్..

- ముఖ్య అతిథిగా సినీ నటుడు ప్రకాష్ రాజ్ హాజరు
- ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ ఉత్సవాలకు విశేష స్పందన




**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

విశాఖ వేదికగా నిర్వహిస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ జాతీయ మహాసభల సందర్భంగా 'శ్రామిక ఉత్సవ్' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ హాల్ వెనుక ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ ఉత్సవాలకు విశేష స్పందన లభించింది.సిఐటియు జాతీయ మహాసభల సారాంశం, కార్మిక వర్గ సమస్యలు, హక్కులు, సంఘటిత ఉద్యమాల ప్రాధాన్యతను సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించడమే ఈ శ్రామిక ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యం. వారం రోజుల పాటు కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు,ప్రదర్శనలు, కార్మిక ఉద్యమాలపై




అవగాహన కల్పించే స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఉత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో మాట్లాడారు. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణకు ఇటువంటి ఉత్సవాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను సమాజం మొత్తానికి తెలియజేయడంలో సిఐటియు పాత్ర ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్మికులు,విద్యార్థులు పాల్గొని ఉత్సవాలకు మరింత ఉత్సాహాన్ని అందించారు.

# కనకమ్మ ఆలయంలో వైభవంగా తులసి దళార్చన



**వన్ టౌన్, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలావేల్పు బురుజు పేట శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించే తులసి దళార్చన పూజ శనివారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర పూజా కార్యక్రమం సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.అమ్మవారికి ప్రీతికరమైన తులసి దళాలతో ప్రత్యేకంగా అర్చనలు, నైవేద్యాలు సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ తులసి దళార్చన పూజలో ఉభయదాతలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అలాగే ఆలయ అర్చకలు, వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా ఘనంగా నిర్వహించారు.పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. తులసి దళార్చనలో పాల్గొనడం వల్ల కుటుంబ సౌఖ్యం, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య లాభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ప్రతి శనివారం నిర్వహించే ఈ పూజలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

## అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రజలకు మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వము యొక్క ప్రధమ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 50 వ వార్డు పరిధిలో సుమారు రూ. 161.70 లక్షల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావులపల్లి ప్రసాద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన ప్రధమ కర్తవ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. నగరాభివృద్ధిలో పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 50 వ వార్డులోని మాధవదారలోని శ్రీదేవి రెసిడెన్సి, సింగరాయి మెట్ట, మురళినగర్ లోని శ్రీదేవి పార్కు, తదితర ప్రాంతాలలో వి. ఆర్. సి. సి. ఎస్ డబ్ల్యూ డ్రైన్, ఆర్. సి. సి. రిటర్నింగ్ వాల్, వాకింగ్ ట్రాక్ అవుట్ డోర్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్స్ , వాకర్స్ క్లబ్ లో నార్త్ సైడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.1.62 కోట్ల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. పనులు నిర్ణయిత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను అధికారులను ఆదేశించారు.అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఉత్తర నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 50 వ వార్డులో సుమారు రూ.1.62 కోట్ల తో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనక, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.రాము, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు, బిజెపి సభ్యురాలు దీపిక, టిడిపి నాయకులు సనపల వరప్రసాద్ ,పలువురు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నులను, జీవీఎంసీ వెబ్ పోర్టల్ ద్వారా చెల్లించండి



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు, ఆస్తిపన్ను చెల్లింపుదారులు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను, నీటి చార్జీలను జీవీఎంసీ యొక్క ఞఞ. స్త్రజఎఒ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు చెల్లించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు సులభతరంగా చెల్లింపు చేయుటకు ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ వెబ్ పోర్టల్ స్త్రజఎఒ.స్త్రశీజ.ఱఅ నందు ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు చెల్లింపు చేయుటకు క్రెడిట్ / డెబిట్ కార్డులు / నెట్ బ్యాంకింగ్ / యూపీఐ లేదా యూపీఐ క్యూఆర్ కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటీఎం మరియు క్రెడిట్ పే మొదలగు చెల్లింపు మాధ్యమాల ద్వారా తమ ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు చెల్లింపు సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. కావున నగరంలోని గృహ యజమానులు ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సౌకర్యమును ఉపయోగించుకొని ఎటువంటి భౌతిక ఇబ్బందులు లేకుండా వారి విలువైన సమయం వృధా కాకుండా నేరుగా సులభంగా జీవీఎంసీ కి చెల్లించవలసిన ఇంటి పన్ను, నీటి కొళాయి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.

# మిషన్ 'జ్యోతిర్గమయ విజయవంతం..

**● ట్రాన్స్‌జెండర్లు కూడా స్వయం శక్తితో ఎదగాలి- మేయర్.. పిలా శ్రీనివాసు రావు**





**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

సమాజంలో వెనుకబడిన వర్గాలకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా విశాఖ సిటీ పోలీసులు చేపట్టిన 'మిషన్ జ్యోతిర్గమయ' కార్యక్రమం నగరంలో ఆదర్శంగా నిలుస్తోంది.ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి,స్వావలంబన కల్పిస్తూ మానవతా పోలీసింగ్‌కు కొత్త నిర్వచనం ఇచ్చింది.ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ,మరియు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్రాన్స్‌జెండర్లకు నియామకపత్రాలు అందజేశారు.డా. శంఖబ్రత బాగ్చీ దూరద ృష్టి, మానవతా ఆలోచనల ఫలితంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన, శుభకార్యాలు,బీచ్‌లు, రైళ్లు, బస్సులు వంటి ప్రజా ప్రదేశాల్లో ఎదురవుతున్న సమస్యలను శిక్షాత్మక కోణంలో కాకుండా మానవతా ద ృష్టితో పరిష్కరించాలనే ఆలోచనతో దీరెకాలిక చర్యలకు శ్రీకారం చుట్టారు.ఈ క్రమంలో గత మే నెలలో పోలీస్ కానారేన్స్ హాల్‌లో ట్రాన్స్‌పర్సన్స్‌తో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 160 మంది ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సామాజిక వివక్ష, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కొరత, భద్రత, సమాజంలో ఆమోదం వంటి అంశాలపై వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందరరేగా సీపీ భిక్షాటన పరిష్కారం కాదని, ఉపాధి మరియు స్వావలంబన ద్వారానే శాశ్వత మార్పు సాధ్యమని స్పష్టం చేస్తూ, ట్రాన్స్‌జెండర్లకు గౌరవం, భద్రత కల్పించడం పోలీసుల బాధ్యతేనని భరోసా ఇచ్చారు.దీని ఫలితంగా,జివిఎంసి ద్వారా 20 మంది ట్రాన్స్‌జెండర్లకు పారిశుధ్య కార్మికులుగా ఉద్యోగాలు,6 మందికి ఐరన్ కియోస్కులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో 5 మందికి ముద్రా రుణాలు మంజూరు చేసి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దరూ.ఈ సందరరేగా సీపీ డా. శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ, "ట్రాన్స్‌జెండర్ల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో వైజాగ్ సిటీ పోలీస్, జివిఎంసి కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మేయర్ గారి సహకారంతో ఇది సాధ్యమైంది. మిగిలిన ట్రాన్స్‌జెండర్లు కూడా స్వయం శక్తితో ఎదగాలి" అని పిలుపునిచ్చారు. సహకరించిన మేయర్‌కు, మెడికల్ ఆఫీసర్‌కు, ఎస్‌బీఐ అధికారులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.నగర మేయర్ శ్రీ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనం కల్పించడంలో పోలీస్ కమిషనర్ తీసుకుంటున్న నిర?యాలు అభినందనీయమని ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణమే స్పందించే కమిషనర్ వ్యక్తిత్వం నగరానికి గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి, విశాఖ డైరీ వంటి సంస్థలతో కలిసి మిల్క్ బూత్‌లలో కూడా వ్యాపార అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.విశాఖ నగరంలో తొలిసారిగా చేపట్టిన ఈ మానవతా కార్యక్రమం, సమగ్ర సమాజ నిర్మాణంలో సిటీ పోలీసుల కీలక పాత్రను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఉపాధి పొందిన ట్రాన్స్‌జెండర్లు ఆనందం, ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ విశాఖ సిటీ పోలీసులకు సీపీ కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.



# ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● ఇంధన శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ ● గత 18 నెలల కాలంలో 287 మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు ● విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ● వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండకూడదు**

**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ సీఒఈఈటి భవనంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ ఇంధన శాఖామాత్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోందని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని తెలిపారు. గత 18 నెలల కాలంలో 287 మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు కల్పించడం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు భరోసా ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ కు సంబంధించిన కారుణ్య నియామక పత్రాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ 34 మంది లబ్ధిదారులకు అందజేశారు. విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలను ప్రవేశపెట్టిన నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారేనని మంత్రి పేర్కొన్నారు. సమర్థత, పారదర్శకత, వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సౌర శక్తిని ప్రోత్సహిస్తూ గతంలో విద్యుత్ లేని గ్రామాలు, గిరిజన ఆవాసాలకు వెలుగులు నింపుతున్నామని మంత్రి తెలిపారు. వినియోగదారులపై అదనపు భారం మోపకుండా విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని, ఇప్పటికే 13 పైసల టారిఫ్ ట్రూ-డౌన్ సాధించామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా జరిగేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో అమలు చేస్తున్న ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని



మంత్రి సమీక్షించారు. ఫేజ్1 పనులను వేగవంతంగా పూర్తిచేసి ఫేజ్2కు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పనుల నాణ్యత, గడువులపై కఠిన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో నిర్మిస్తున్న కొత్త సబ్‌స్టేషన్ల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. మార్చి 2026 నాటికి సుమారు 60కు పైగా సబ్‌స్టేషన్లు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి అంతరాయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టి రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్ల సంఖ్య పెంచాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యుత్ శాఖలో మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ అధికారులు అభివృద్ధి చేసిన కొత్త యాప్ గురించి సీఎండీ శ్రీ పృథ్వీ తేజ్ ఇమ్మడి మంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు ఉద్యోగుల భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు.




## ఘనంగా ధనుర్మాసం పూజలు



**రామభద్రపురం (మేజర్ న్యూస్) :** మండల పరిధిలో భూ సాయ వలస గ్రామం లో శనివారం ఉదయం నుండి బూననేల సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఆలయ పురోహితులు దినేష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారు స్వామివారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు ఆలయ ధర్మకర్త కోరాడ వెంకట్రావు కుమారుడు శ్యాము ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు నిర్వహించారు చుట్టుపక్క గ్రామాలుభక్తులు రామభద్రపురం మామిడి వలస పాత రేగ ముచ్చరల వలస నరసాపురం గ్రామాల నుంచి భక్తులు దర్శనం చేసుకున్నారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

### – రైతులు ఆశయాలకు అనుగుణంగా రెవెన్యూ శాఖ పనిచేయాలి : బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన






**రామభద్రపురం, డిసెంబరు 27 (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా భావించి సుపరిపాలన అందిస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయ న అన్నారు. మండల పరిధిలోని కోటశిర్లాం గ్రామంలో శనివారం రూ.24 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా బొబ్బిలి నియోజకవర్గంలో ఎన్నో కేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఇరిగేషన్ పను లు చేపట్టడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రూ.30 కోట్లతో ఇరిగేషన్ పనులు చేపట్టడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రామభద్రపురం వ ఎండలం ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడడంతో ఏడొంపులగెడ్డ ఆనకట్ట దిగువన ఉన్న చెరువులకు పెద్ద ఎత్తున మరమ్మతు పనులు చేపడుతున్నామని తెలిపారు. అలాగే కోటశిర్లాం గ్రామానికి సమీపంలో ఉన్న జంతిగెడ్డపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.96 లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు చేపడతామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో భూసమస్యలు అధికంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వీటిపై జిల్లా కలెక్టర్తో మాట్లాడి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరతానని తెలిపారు.

అలాగే గతంలో జరిగిన రీసర్వే వలన ఎన్నో సమస్యలు ఉత్పన్నవ య్యాయని, వీటిని నిరోధించడానికి మరలా రీసర్వే నిర్వహించాలని కోరతామన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సిబ్బంది పై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని నిరోధించాల్సిన బాధ్యత తహసీల్దార్పై ఉందని అన్నారు. అలాగే యూరియా కొరతపై కూడా వ్యవసాయ శాఖ జేడీతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. కోటశిర్లాం గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్స్ మం జూరుకు నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. రెండు మూడు నెలల్లో కొత్త పెన్షన్లు మంజూరుకానున్నాయని, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణా కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు కనిమెరక శంకరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కరణం విజయభాస్కరరావు, సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ అప్పారావు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చొక్కావు రామారావు, ఎంపిటీసీలు వసంతుల తిరుపతిరావు, భవిరెడ్డి చంద్ర, పీఏసీఎస్ డైరెక్టర్ బలరాం, తహసీల్దార్ అజురఫీజాన్, ఎంపీడీవో రత్నం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యుమెంట్లతో స్థలం కబ్జా

### – ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మెల్యే మాధవి



**భోగాపురం, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్) :** నకిలీ డాక్యుమెంట్లను చూపించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన పరిస్థితిని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయి. భోగాపురం మండలం ఎరుసుపేట సమీపంలో రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు, ఎప్పటినుండో తమ ఆధీనంలో ఉందంటూ నకిలీ డాక్యుమెంట్లను తీసుకొచ్చి రెవెన్యూ అధికారులను పక్కదోవ పట్టించడంపై ఎమ్మెల్యేకి విషయాన్ని తెలియజేసారు. తక్షణమే సంబంధిత స్థలానికి సంబంధించి పూర్తిస్థాయి రెవెన్యూ రికార్డులతో పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్రాలు కేవలం కల్పితమని రుజువైతే వారిపై చర్యలు తీసుకోవడంలో వెనుకాడొద్దన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

### డీలర్ల సమావేశంలో సిఎస్డిటి అల్లు స్వర్ణలత ఆదేశాలు



**తెర్లాం, డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** నిత్యవసర సరుకులు పంపిణీలో ఎలాంటి అక్రమాలు లేకుండా సంక్రమంగా పంపిణీ చేయాలనీ తెర్లాం సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ అల్లు స్వర్ణలత ఆదేశించారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల డీలర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పంచదార తదితర వస్తువులు నిర్ణీత ధరలకే విక్రయించాలని అదనంగా వసూలు చేసినట్టు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రేషన్ షాపులో స్టాక్ వివరాలతో కూడిన స్టాకు బోర్డు ఉంచాలని అమ్మకం స్టాక్ నిలబల రికార్డులు వంటి పుస్తకాలను సంబంధిత అధికారులు తనిఖీలకొచ్చినప్పుడు అవి చూపించాలని ఆమె తెలియజేశారు. పంపిణీ చేస్తున్న ఈపాస్ మిషన్ తదితరు పరికరాలు మొరాయించినట్లయితే విజయనగరం లో ఉన్న విజన్ టెక్ సాంకేతిక నిపుణులు ఉచితంగానే బాగు చేస్తారని అందుకు సంబంధించి డబ్బులు చెల్లించనవసరం లేదని తెలియజేశారు. ప్రతి నెల జరుగు సమావేశాలకు ప్రతి ఒక్క డీలరు విధిగా హాజరు కావాలన్నారు ఒకవేళ రాని పక్షంలో అతనికి సోకజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని మరల హెచ్చరించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీలర్ సంఘ అధ్యక్షులు తెంటు సూర్యనారాయణ గౌరవ అధ్యక్షులు నడిమింటి తిరుపతిరావు మాజీ డీలర్ల సంఘ అధ్యక్షుడు తీళ్ళ త్రినాధరావు ఉపాధ్యక్షులు కె.శేఖర్ కోశాధికారి ఎస్ శ్రీనివాసరాజు డీలర్ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బుడా ఛైర్మన్‌కు పరామర్శించిన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు



**బాడంగి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఇటీవల మాతృవియోగం పొందిన బుడా చైర్మన్ తెంటు లక్ష్మనాయుడు ను వారి నివాసం ముగడ గ్రామానికి వెళ్లీ శనివారం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మనాయుడు మాతృమూర్తి శ్రీమతి సత్యవతమ్మ చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మనాయుడు, కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవిబాబు, పిఏ సిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం మరియు బొత్స ఆదినారాయణ బాడంగి సర్పంచ్ కండి రమేష్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు వినతుల వెల్లువ



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, విద్యుత్తు,పింఛన్లు, పంచాయతీరాజ్, ఉపాధి అవకాశాలు తదితర 144 అర్జీలు స్వీకరించారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, మండల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో రీ సర్వేపై అవగాహన ర్యాలీ




**చీపురుపల్లి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** మండలంలో జరగనున్న నాలుగో విడత భూ రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రెవిన్యూ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని గొల్లలపాలెం, పెదనడిపల్లి గ్రామాలలో నాలుగో విడత భూ సర్వేను శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రెవిన్యూ సిబ్బందితో గొల్లల పాలెం, పెదనడిపల్లి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది గ్రామాలలో సర్వే నిర్వహించే సమయంలో రైతులు వారి సమస్యలను అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి అక్కడికక్కడ పరిష్కరించుకోవాలని ఈ సందరరేగా పిలుపునిచ్చారు. రెవిన్యూ సమస్యలను ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టమని ఈ సందర్భంగా తహసీల్దార్ డి ధర్మరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి

### : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కేంద్ర నిధులను వినియోగించుకుంటూ.. శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా వ్యవసాయం, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు శ్రీకాకుళం జెడ్పి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయము, పర్యవేక్షణ కమిటి (ఱ×ూనాూ) సమావేశం రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ, వ్యవసాయం, పౌర సరఫరాలు, నాబార్డ్, డ్వామా, రూరల్ వాటర్ స్కీం, ఆరోగ్య, మైనింగ్, విద్య, సమగ్ర శిక్ష, మున్సిపాలిటి శాఖల అధికారులతో జిల్లాలో అభివృద్ధి నివేదికలపై సమగ్రంగా చర్చించారు. ఇంతవరకు చేసిన పనుల ప్రస్తుత స్థితిని, భవిష్యత్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలను కేంద్ర మంత్రి చేశారు. తా౦ ల ౨ త౯ రవాణా శాఖకు సంబంధించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అందరిలో కూడా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. ఇదివరకు చేసిన కార్యక్రమాల గురించి ఆరా తీశారు. శ్రీకాకుళం నగరంలోని సింహ ద్వారం మరికొంత విస్తరించాలని సూచించారు. నవ భారత్ కూడలి వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఆవశ్యకతను గుర్తు చేశారు. వరుసగా రెండు ఫ్లై ఓవర్లకు అనుమతులు మంజూరు కష్టంగా మారుతోందని అధికారులు వివరించగా.. ఆ నిర్మాణం త్వరితగతిన జరిగే విధంగా, రాష్ట్రం నుండి అనుమతులు మంజూరు అయ్యే విధంగా ప్రతి సమీక్షలోనూ విధిగా చర్చ జరగాలని సూచించారు. జాతీయ రహదారులను ఆనుకుని బ్లాక్ స్పాట్స్ ను నిర్ధారణ చెయ్యడం, భవిష్యత్ లో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. జాతీయ రహదారిని ఆనుకుని ట్రామా కేర్ సెంటర్లను శ్రీకాకుళం, టెక్కలి, ఇచ్ఛాపురం లలో ఏర్పాటు చెయ్యాలని సూచించారు. వ్యవసాయ శాఖపై సమీక్షిస్తూ.. పంట మార్పిడి విధానంపై రైతులు అవగాహన తెచ్చుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. యంత్రాల వినియోగాన్ని విస్తృతం చెయ్యాలని,, వ్యవసాయం శ్రీకాకుళం జిల్లాలో వృద్ధి చెందడం ద్వారా జిల్లా జి.డి.పి పెరిగే అవకాశం ఉన్నట్టు స్పష్టం చేశారు. పొలం బడి కార్యక్రమం జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. పొలం బడి కార్యక్రమం ప్రతీ నియోజకవర్గంలో ఓ మండలం మోడల్ మండలంగా ఎంచుకుని, రెండు వందల మంది రైతులతో ఉత్తమ ఫలితాలు సాధించేవిధంగా పొలం బడి కార్యక్రమాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ లో మొక్కజొన్న పంట ఎక్కువ ఏరియాలో సాగు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధిక సబ్సిడీ అందిస్తూ రైతులకు ఉపయోగకరంగా ఉన్న కిసాన్ డ్రోన్ పథకంపై మరింత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరి కోతల సమయంలో ఉపయుక్తంగా ఉండే డ్రైన్ల నిర్వహణపై కూడా ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు జిల్లాలో వ్యవసాయ సంబంధ సమస్యలను ప్రస్తావించారు. సంబంధిత అధికారుల నుండి వాటిపై కేంద్ర మంత్రి వివరణ తీసుకున్నారు. అదేవిధంగా పౌర సరఫరాలు, డ్వామా, రూరల్ వాటర్ స్కీం లోని జల జీవన్ మిషన్, వైద్య ఆరోగ్య శాఖ, మైన్స్, విద్య, సమగ్ర శిక్ష, మున్సిపాలిటి శాఖల పై అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలో సర్వ శిక్ష అభియాన్ కార్యక్రమాలు ఆలస్యం అవుతుండటం పై అక్కడి అధికారులను ఆరా తీశారు. ఉపాధి హామీ పథకంపై సమీక్షిస్తూ.. గ్రామాల వారీగా నివేదిక కావాలని రామ్మోహన్ నాయుడు కోరారు. చెల్లింపు జరగాల్సిన బిల్లుపై కూడా అధికారుల వివరణను అడిగి తెలుసుకున్నారు. జల జీవన్ మిషన్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని, ప్రతీ ఇంటికి కుళాయిని అందించే వరకూ అధికారులు అందరూ నిమఘ్నమై ఉండాలని అన్నారు.




ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ.. అనస్తీషియ వైద్యులు తక్కువగా అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎనీమియా రహిత జిల్లాగా శ్రీకాకుళం ను తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో టిబి నివారణకు చేస్తున్న కార్యక్రమాలను ఆరా తీశారు. పూర్తి అంగ వైకల్యం తో బాధపడుతున్న వికలాంగులకు ఫించను చెల్లింపులో ఎలాంటి జాప్యం జరగకూడదని అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయంగా శ్రీకాకుళం గ్రానైట్ అమ్మకాలు తగ్గుముఖం పట్టడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. దేశీయంగా మంచి అమ్మకాలు సాగిస్తున్నా.. అంతర్జాతీయ స్థాయిలో ఎదురైన పరిస్థితులను అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. విద్యా శాఖను సమీక్షిస్తూ.. పిఎం శ్రీ పథకం జిల్లాలో అమలవుతున్న తీరును తెలుసుకున్నారు. పాఠశాలల వారీగా పిఎం శ్రీ పథకం అమలవుతున్న తీరును నివేదికల రూపంలో కావాలని కోరారు. మున్సిపాల్టిలలో సానిటేషన్ విధానాలపై ఆరా తీస్తూ.. స్వచ్ఛ్ భారత్ అమలవుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. సమీక్ష జరిగిన తీరును వివరిస్తూ.. కేంద్ర నిధుల వినియోగంతో జిల్లాను అభివృద్ధి పదంలో పయనింపజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రన్ని ఆర్ధిక కష్టాల నుండి బయటకు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశేష పోరాటం చేసి.. ఇప్పుడు మళ్ళీ పాలనను గాడిలో పెట్టారని కితాబిచ్చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. శ్రీకాకుళం నుండి తూర్పు గోదావరి వరకూ తొమ్మిది జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభిరుద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్టు తెలిపారు. ఇటివల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సైతం ముఖ్యమంత్రి ఈ జిల్లాలపై ప్రత్యేకంగా సమీక్షిన్చినట్టు గుర్తు చేశారు. క్లస్టర్ విధానం ద్వారా నీతి ఆయోగ్ నిధులను వినియోగించుకుని అన్ని ప్రాంతాలను వృద్ధిలోకి తేసుకువస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ దిశ సమీక్ష ద్వారా జిల్లాలో వ్యవసాయ వృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేకంగా సమీక్షించినట్టు తెలిపారు. రవాణా అవకాశాలను వృద్ధి చెయ్యడం ద్వారా జిల్లా అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకుంటుందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్, , మూలపేట పోర్ట్ ల ద్వారా ఉపాధి విప్లవం సృష్టిస్తున్నామని, దానికి తోడు నూతన జాతీయ రహదారి, కార్గో ఎయిర్పోర్ట్ లను ఏర్పాటు చెయ్యడం ద్వార కొత్త సిక్కోలును చూస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో సాల్ట్ ల్యాండ్ లను, ఇన్ సాండ్ మినరల్ ప్రాజెక్ట్ లను డెవలప్ చెయ్యడం ద్వారా మంచి ఫలితాలు ఉన్నట్టు తెలిపారు. గతంలో తల తోక లేని పనులతో పాలనను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని గుర్తు చేశారు. గత తప్పులు సరి చేస్తూ.. అన్ని ప్రాంతాలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ కూటమి సర్కారు ప్రజారంజక పాలన అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పి మహేశ్వర రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## 31నే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ..

### – జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఈ నెల 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జనవరి 1వ తేదీన పంపిణీ చేయవలసిన పించన్లు నూతన సంవత్సరం దృష్ట్యా అవ్వాతాతలకు డిసెంబర్ 31వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పించనుదారులకు పించన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వివరించారు. జిల్లాలో పెన్షన్ లబ్ధిదారులందరూ ఈ విషయాన్ని గమనించవలసినదిగా ఆయనూ ప్రకటనలో పేర్కొన్నారు.

## హిందువుల చంపిన వారిని వెంటనే శిక్షించాలి

### – హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన





**టెక్కలి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై రోజురోజుకీ పెరుగుతున్న దాడులను అరికట్టాలని హిందూ బంధువులు నిరసన తెలిపారు. మండలంలోని స్థానిక ఇందిరా గాంధీ కూడలి సమీపంలో శనివారం హిందూ సంఘాల బంధువులు హిందువులపై దాడులను నశించాలంటూ నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు హిందువులు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులపై ఎక్కడ దాడులు జరిగిన మనందరం స్పందించాలన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునేది ఒక్క హిందువు ధర్మమేనని అన్నారు. దేశంలోని హిందువులందరూ ఏకమై మన ధైర్యాన్ని కాపాడడంతో పాటు ప్రపంచంలోని హిందువులను రక్షించుకోవలసిన బాధ్యత కూడా మన అందరి పైన ఉందని పేర్కొన్నారు. అనంతరం హిందూ బంధువులు అందరూ కలిపి బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను తగలబెట్టి హతమార్చారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని ఆనందరావు, చంద్రశేఖర రావు, ఐబాబు, సిగిలిపల్లి మదన్, జర్జన రాంజీ, బూరి నరేంద్ర చక్రవర్తి, శాసనపురి శీను, బాబురావు, శ్యామ్, మురళి, వంశీ, చందు, సాత్విక్, ఆర్య, రోహిత్ మరియు హిందూ సంఘ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థికి జట్టుకళాసి యూనియన్ మద్దతు..



**నరసన్నపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేటలోని జట్టు కళాసి యూనియన్ భవనం లో జట్టు కలసి యూనియన్ సభ్యులతో నేతింటి విశ్వేశ్వరరావు శనివారం ఉదయం సమావేశం నిర్వహించారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, పేట అభివృద్ధి భాగస్వాములుగా మీరందరూ నన్ను ఆదరించాలని, నరసన్నపేట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దానని కళాసి సభ్యులకు హామీ ఇచ్చారు. తమ పూర్తి సహకారం నరసన్నపేట సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశ్వేశ్వరరావుకు అందజేస్తామని కలసి యూనియన్ తరపున జట్టు కలసి యూనియన్ అధ్యక్షులు నేతింటి.జనార్ధన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. జట్టు కలసి యూనియన్ సభ్యులందరూ తనకు మద్దతు తెలిపి అందించిన సహకారం పై సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయుచున్ననేటింటి .భారతి విశ్వేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రుషికొండ వెంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉత్సవాలు



**సాగర్ నగర్, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** 30-12-2025 వైకుంఠ ఏకాదశి సందర్భముగ రుషికొండలోని శ్రీ మహాలక్ష్మీ గోదా సహిత వేంకటేశ్వర స్వామి వారి ఆలయమునందు తెల్లవారుజామున 2 గంటలనుండి భక్తులకు ఉత్తరద్వార దర్శనము కల్పించబడును. కావున భక్తులు ఈ సదుపాయమును ఉపయోగించుకొనవలసినదిగా ప్రార్ధన. ప్రముఖులకు మరియు ప్రోటోకాల్ అధికారులకు ఉదయము 4 గంటలనుండి 6 గంటలకు దర్శనము కల్పించ బడును. వైకుంఠ ఏకాదశి రోజు భక్తుల రద్దీ ద ృష్ట్యా కొండమీదికి ఎటువంటి వాహనములు అనుమతించబడవు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనములను కొండడిగువనగల పార్కింగ్ ప్రదేశములో వాహనములను నిలపవలెను. అలాగే కార్లలో వచ్చే భక్తులు యెందాడ నుండి వచ్చి దేవాలయం వెనుకభాగాన ఉన్న పార్కింగ్ స్థలములో తమ వాహనాలను నిలువుకొని ఆలయము వెనుకభాగానకల ద్వారం నుండి దర్శనము కోరకు ఏర్పటు చేసిన వరుసలలో ప్రవేశించవలెను.

కొండదిగువ పార్కింగ్ ప్రదేశమునుండి కొండమీదికి ఉచిత బస్సులు నడుపబడును. భక్తులు ఈ మార్పులను గమనించి ఆలయ అధికారులకు సహకరించి స్వామి వారి దర్శన భాగ్యమును పొంది తరించ కోరుచున్నాము. భక్తులకు సర్వదర్శనము తెల్లవారుజామున 2 గంటలనుండి ప్రారంభమగును స్వామివారి నైవేద్య సమయములో అనగా ఉదయం 8.00 నుండి 8.45 వరకు మరియు సాయంత్రం 7.00 నుండి 7.30 వరకు దర్శనమునకు విరామముండును నైవేద్యం తరువాత దర్శనము ప్రారంభమగును.

## పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి

**- ఉదయం నుంచే మ్యూజియంలు తెరవాలి**

**- ఆదేశాలు జారీ చేసిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖకు పర్యాటకుల తాకిడి పెరిగిన నేపథ్యంలో వీఎంఆర్డీఏ పరిధిలో పలు పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శనివారం ఉదయం బీచ్ రోడ్ లో కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటకులు ఎండలో బారులు తీరటాన్ని గమనించి, వారిని విశ్రాంతి గదిలో సేద తీరాలని సూచించారు. ఆదివారం మాత్రమే ఉదయం నుంచి తెరిచి ఉంచుతామని, మిగిలిన రోజుల్లో మధ్యాహ్నం నుంచి తెరుస్తామని అధికారులు చెప్పటంతో పర్యాటక సీజన్ కావటంతో అధిక సంఖ్యలో పర్యాటకులు బారులు తీరుతున్నారని, అందువల్ల వీఎంఆర్డీఏ పరిధిలో అన్ని మ్యూజియంలను ఉదయం 10 గంటలనుంచే తెరవాలని ఆదేశించారు. కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం బయట బారులు తీరుతున్న నేపథ్యంలో క్యూ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు రోప్ లని ఉపయోగించాలని సూచించారు. అలానే మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, బీచ్ రోడ్ లో ఉన్న అన్ని మ్యూజియంల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పర్యాటక ప్రాంతాల్లో రక్షిత తాగు నీటిని అందుబాటులోకి ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిగా మద్యం సేవించి మహిళను ఢీ కొట్టి ఇంట్లోకి దూసుకెళ్లిన ఆటో

**● బెల్ట్ దుకాణాలలో నిత్యం మద్యం దొరుకుతుండటం తోనే ఇటువంటి ప్రమాదాలు**

**● బెల్ట్ దుకాణాలు నిరోదించాలని కోరిన స్థానికులు**



**మధురవాడ, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మధురవాడ వాంబేకాలనీ శివాలయం వద్ద ఇంట్లోకి ఆటో తో దూసుకెళ్లి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటో నడపటంతో అదుపు తప్పి ఇంట్లోకి దూసుకెళ్లాడు. దీంతో ఇంటి ముందు ముగ్గు వేసుకుంటున్న మహిళను ఢీ కొట్టటంతో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఢీ కొట్టిన ఆటో డ్రైవర్ ను స్థానికులు నిలరేదించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పీఎంపాలెం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ మహిళ లక్ష్మీ ని చికిత్స నిమిత్తం గాయత్రి ఆసుపత్రి కి తరలించారు. ఢీ కొట్టిన ఆటో డ్రైవర్ మద్యం పరీక్ష చేయగా 206 అధికంగా మద్యం సేవించి ఆటో నడిపినట్లు తేలింది. స్థానికులు వద్ద వివరాలు సేకరించి ఢీ కొట్టిన ఆటో డ్రైవర్ ను ఆటో ను పీఎంపాలెం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ ప్రమాదం పై ఆందోళనకు గురయ్యిన స్థానికులు మాట్లాడుతూ ఈ ప్రమాదానికి ఈ కాలనీలో విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలలో మద్యం అమ్మకాలు చేస్తుండటమే కారణం అని అన్నారు. వాంబే కాలనీలో తెల్లవారు జామున పాఠశాలలకు, కళాశాలలకు, పనులకు వెళ్లేవారు వెళ్లే సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవటంతో ఒక్కసారిగా వాంబే కాలనీ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో మహిళ స్వల్ప గాయాలతో బయటపడటంతో పెద్ద ప్రమాదమే తప్పిందని అన్నారు. ఢీ కొట్టిన ఆటో డ్రైవర్ ప్రసాద్ తెల్లవారు జామున అధికమద్యం సేవించి స్పృహ లేనట్టుగా ఉండి ఆటో నడిపటంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని అన్నారు. ఆటో డ్రైవర్ ప్రసాద్ వాంబే కాలనీలో ఉన్న బెల్ట్ దుకాణంలో మద్యం దొరుకుతుందని ఇక్కడికి వచ్చి మద్యం సేవించి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు.

# శంఖబ్రతబాగ్చీ కు డీజీ హోదా...

**● శంఖబ్రత బాగ్చికి కీలక పదోన్నతి ● డీజీ గా హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ ● జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్న పదోన్నతి ● సీపీ గా విశాఖలోనే కొనసాగింపు**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ లో శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు క ృషి చేస్తూ, నేరాలను నియంత్రించడంలో శ్రమిస్తూ, పోలీసు శాఖను ప్రక్షాళన చేసి ఉత్తమ పోలీసింగ్ వ్యవస్థను అందజేస్తూ, క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందిన విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చికి పదోన్నతి లభించింది.పోలీసు శాఖకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆయనను జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) హోదా కల్పించింది.ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఆయనకు పదోన్నతి వచ్చినప్పటికీ కూడా విశాఖ నగర పోలీస్ కమిషనర్ బాధ్యతలు వహిస్తూనే అటు డీజీపీగా కొనసాగనున్నారు.ఇప్పటివరకు విశాఖ సిపి ఇక పని చేస్తున్న అధికారులకు రాని గుర్తింపు డాక్టర్ శంఖబ్రత బాగ్చికి వచ్చింది. ఆయన ఉత్తమ అధికారి మాత్రమే కాదు మానవత్వం ఉన్న మంచి మనిషి కూడా ఒకపక్క పోలీస్ అధికారిగా విధులు నిర్వహిస్తూనే మరోపక్క సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అందరి అభిమానాన్ని చూరగోన్నారు. తన మంచి వ్యక్తిత్వంతో తను చేస్తున్న మంచి పనులతో విశాఖ ప్రజల మనసులలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించారు.పోలీస్ అధికారి అంటే ఇలా ఉండాలనే ఒక ప్రత్యేకత గుర్తింపును తెచ్చుకున్నారు.విశాఖలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి సభలు, సమావేశాలు, సదస్సులు, ప్రముఖుల పర్యటనలు విజయవంతం చేయడంలో పోలీసు శాఖ పరంగా ఆయన చాలా కీలక పాత్ర పోషించారు.విశాఖపట్నం విశాఖ పోలీసు శాఖకు మంచి పేరుని తీసుకొచ్చే విధంగా మంచి పేరుని తీసుకొచ్చే విధంగా ఆయన ఎంతో క ృషి చేశారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవ చేయాలని విధి నిర్వహణలో అలసత్వం వహించకూడదని, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరచూపాలని చెప్పడమే కాకుండా అలా వ్యవహరించని అధికారులపై ఆయన క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం జరిగింది.ఇక నేరస్తులకు చుక్కలు చూపించారు కూడా.నేరాల నియంత్రణకు ఆయన ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ తగు చర్యలు తీసుకోవడం జరిగింది.పోలీసు శాఖకు ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం డిజిపిగా పదోన్నతి కల్పించింది.ఈ పదోన్నతి 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చే విధంగా ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదోన్నతి పొందినప్పటికీ, ఆయన ప్రస్తుతం నిర్వహిస్తున్న విశాఖపట్నం పోలీస్ కమిషనర్ పదవిలోనే "ఇన్-సిటూ" గా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీంతో, ప్రస్తుత బాధ్యతలతో పాటు ఉన్నత హోదా, వేతన ప్రయోజనాలు కూడా ఆయనకు అందనున్నాయి.శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజాభద్రతలో కఠిన నిరయాలతో గుర్తింపు పొందిన డా. శంఖబ్రత బాగ్చీ సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించిందని అధికార వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. విశాఖపట్నం కమిషనరేట్ పరిధిలో సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసాన్ని ఆయన సంపాదించారని పేర్కొంటున్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమమే లక్ష్యం..

**⇨ పదోన్నతులతో ఉత్సాహం నింపిన సీపీ డా. శంఖబ్రత బాగ్చి ⇨ ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఘనంగా పదోన్నతి కార్యక్రమం ⇨ 13 మంది పోలీసు సిబ్బందికి ర్యాంకులు, పోస్టింగ్ ఆర్డర్ల ప్రదానం**




(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)




విశాఖ పోలీసు సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మరోసారి తన మానవతా ద ృక్పథాన్ని చాటుకున్నారు.పదోన్నతి పొందిన పోలీసు సిబ్బందిని గౌరవిస్తూ, వారికి నూతన ర్యాంకులు మరియు పోస్టింగ్ ఆర్డర్లను స్వయంగా అందజేసే కార్యక్రమాన్ని శనివారం ఉడా చిల్డ్రన్ ఎరీనాలో ఘనంగా నిర్వహించారు.నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో మొత్తం 13 మంది పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా పదోన్నతులు కల్పించారు. వీరిలో ఒక మహిళ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ కు మహిళ సబ్ ఇన్‌స్పెక్టర్ గా, ఒక హెడ్ కానిస్టేబుల్ కు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ గా,ఐదుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా, ఆరుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళుగా పదోన్నతి కల్పించారు.సిబ్బంది సంక్షేమాన్ని కేవలం విధిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్న సీపీ డా. శంఖబ్రత బాగ్చి పదోన్నతి పొందిన సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో సహా కార్యక్రమానికి ఆహ్వానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ సభ్యుల సమక్షంలో ర్యాంకులు, పోస్టింగ్ ఆర్డర్లను అందించడం సిబ్బందిలో మరింత ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు రావాలి.పదోన్నతులు సిబ్బందికి మరింత బాధ్యతను, సేవాభావాన్ని పెంచుతాయని తెలిపారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పని చేస్తే అవకాశాలు తప్పకుండా వస్తాయని సిబ్బందికి ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొని, పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.




## ఒక రోజు ముందుగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 27, మేజర్న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 01 2026 న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ సామాజిక భద్రతా భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగా ఈ నెల డిసెంబర్ 31 బుధవారం రోజు నే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 31 బుధవారం ఉదయం 6 గంటల నుంచే జిల్లాలో అన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్థార న్నారు. ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేందుకు డిసెంబర్ 30న అవసరమైన నగదు డ్రా చేసేందుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్.డి.ఎ.ప్రాజెక్ట్ డైరెక్టర్ శచి దేవి, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజుల వాణిలను ఆదేశించామన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శనివారం ఓ ప్రకటన ద్వార సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్న కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 27, మేజర్న్యూస్:** అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి స్థానిక అనకాపల్లి కొణతాల రామకృష్ణ తెలిపారు. మండలంలోని పల్లె పండుగ 2.0 లో భాగంగా రేబాక లో పాలిటెక్నిక్ కాలేజ్ వరకు మరియు బగులవాడ గ్రామం లో సుమారు రూ. 70 లక్షలు రూపాయలు నిర్మించిన కొత్త సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద జగదీశ్వరరావు,,ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ అజెండా అని చెప్పారు. రోడ్ల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలు చేస్తున్నామన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, పింఛన్ల పెంపు కార్యక్రమాలు ఇప్పటికే అమలు చేశామని గుర్తుచేశారు. సంక్రాంతి అనంతరం అర్హులకు గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక నిధులు తీసుకుని రావడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తే మేము అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చదరం నాగేశ్వర రావు, గంగుపామ్ జగదీష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి బాబి, తలారి కాశీనాయుడు, మాటూరు సన్యాసమ్మ, గనిరెడ్డి రాజు, కరణం నాయుడు, మరియు కూటమి నాయకులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి కార్పొరేట్ హంగులు

**: రూ. 2.10 కోట్లతో అభివృద్ధి శ్రీకారం – ప్రసూతి నిరీక్షణ కేంద్రానికి స్పీకర్ అయ్యన్న కలెక్టర్ శంకుస్థాపన**

**– గర్భిణీలకు అండగా నిలిచేందుకే బర్త్ వెయిటింగ్ హాల్**

**– టిఫా స్కానింగ్ మిషన్ ప్రారంభం**






**నర్సీపట్నం, డిసెంబర్ 27, మేజర్న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గాన్ని మెడికల్ హబ్గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ. 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న 'ప్రసూతి నిరీక్షణ కేంద్రం నిర్మాణానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఈడీ కె.వి.ఎల్.పి రాజు గార్లతో కలిసి స్పీకర్ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 35 లక్షల విలువైన అత్యాధునిక 'టిఫా స్కానింగ్' మిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ1985లో ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన ఈ ఆసుపత్రి నేడు వందలాది మందికి సేవలందిస్తోందని గుర్తుచేశారు. నర్సీపట్నం ఆసుపత్రిపై నమ్మకంతో తుని, పాడేరు వంటి సుదూర ప్రాంతాల నుండి కూడా గర్భిణీలు ప్రసవాల కోసం ఇక్కడికే వస్తున్నారని తెలిపారు. అయితే, చివరి నిమిషంలో ఆసుపత్రికి రావడం వల్ల తలెత్తుతున్న అనర్థాలను నివారించేందుకు ఈ 'ప్రసూతి నిరీక్షణ కేంద్రం' ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్పీకర్ వివరిస్తూ గర్భిణీలు డెలివరీ డేట్కు రెండు రోజుల ముందే ఆసుపత్రికి వచ్చి వైద్యుల పర్యవేక్షణలో ఉండేలా ఈ భవనాన్ని డిజైన్ చేశాం అని తెలిపారు. గర్భిణీతో పాటు ఒక సహాయకురాలికి కూడా ఇక్కడే ఉచిత భోజన వసతి, పడక సదుపాయం కల్పిస్తాం. జిల్లా కలెక్టర్ చొరవతో డెక్కన్ ఫైన్ కెమికల్స్ సంస్థ వారు సీఎస్ఆర్ నిధుల కింద రూ. 2.10 కోట్లు మంజూరు చేయడం అభినందనీయం అని తెలిపారు. ఎన్టీపీసీ సహకారంతో పి.హెచ్.సిల అభివృద్ధి నర్సీపట్నంలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ( పి హెచ్ సి. యూపీహెచ్సి ) అభివృద్ధికి ఎన్టీపీసీ సంస్థ రూ. 72.5 లక్షలు మంజూరు చేసిందని, తద్వారా ఆయా ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని గౌరవ స్పీకర్ గారు పేర్కొన్నారు. అరుదైన 'టిఫా స్కానింగ్' సౌకర్యం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం కేవలం 7 టిఫా స్కానింగ్ మిషన్లను మంజూరు చేయగా, అందులో ఒకటి నర్సీపట్నం ఆసుపత్రికి రావడం గర్వకారణమని గౌరవ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని, లోపాలను ముందుగానే గుర్తించడానికి ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్ గారికి, దాతలైన డెక్కన్ కెమికల్స్ రాజు గారికి, ఎన్టీపీసీ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె వి ఎల్ పి రాజు, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, జడ్పిటిసి రమణమ్మ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్య చంద్ర, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ కృష్ణారావు (ఇంచార్జ్ డిసిహెచ్ఓ), ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద , ఆసుపత్రి సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై వాహనం దగ్ధం

**– ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం**

**– పది లక్షల ఆస్తి నష్టం**






**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్న్యూస్:** జాతీయ రహదారిలోని కొత్తూరు జంక్షన్ సమీపంలో శనివారం మద్యాహ్నం 12:30 సమయంలో ఒక ఐసర్ వ్యాను అగ్నికి ఆహుతైయ్యింది. స్థానిక అగ్నిమాపక అధికారుల అందించిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన బీ ఆర్ అనిల్ అనే వ్యక్తికి సంబంధించిన కేటీ 01 ఏఆర్ 8927 నంబరు ప్లేట్ గల వాహనం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైయ్యిందని అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసి ఎటువంటి ప్రాణాపాయం జరగకుండా చర్యలు తీసుకున్నామని అనకాపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి పీ.నాగేశ్వరరావు తెలిపారు.

## అచీవర్ పొన్నా శ్రీ భారతి

**- ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్ కైవసం**

**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్:** చిన్న వయసులోనే అసాధారణ జ్ఞాపకశక్తిని ప్రదర్శిస్తూ అనకాపల్లికి చెందిన పొన్నా సోమేష్ మనుమరాలు పొన్నా శ్రీ భారతి అనే 1 సంవత్సరం 8 నెలల చిన్నారి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఫిబ్రవరి 28, 2024న జన్మించిన శ్రీ భారతి, తన అదుతేమైన తెలివితేటలతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ టైటిల్ను కైవసం చేసుకుంది. కేవలం ఒక సంవత్సరం ఎనిమిది నెలల వయసులోనే ఈ చిన్నారి సాధించిన ఘనత అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిన్నారి పండ్లు, కూరగాయలు, జంతువులు, వాహనాలు, శరీర భాగాలు, ఇంగ్లీష్ ఆలాబేట్, ఇతర వస్తువులు కలిపి 250 కి పైగా చెప్తుంది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈమె ప్రతిభను అధికారికంగా ధ ృవీకరించి 'అచీవర్' సర్టిఫికెట్ను అందజేశారు. తమ కుమార్తె ఇంత చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం పట్ల శ్రీ భారతి తల్లిదండ్రులు పొన్నా సోమేష్ హర్ష , వర్షిత హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నప్పటి నుండే వస్తువులను గుర్తించడంలో శ్రీ భారతి చూపుతున్న ఆసక్తిని గమనించి, ఆమెను ప్రోత్సహించినట్లు వారు తెలిపారు. అనకాపల్లి వాసులు ఈ చిన్నారి సాధించిన విజయాన్ని చూసి గర్వపడుతూ, ఆమెకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.






## ఏరోబిక్ నృత్యం చేసిన పాలకొండ సబ్ కలెక్టర్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థుల ముస్తాబు నృత్యాన్ని వీక్షించారు.అనంతరం రోబోటిక్స్ నృత్యం విద్యార్థులతో కలిసి నృత్యం చేసారు. విద్యార్థులకు ఉత్సాహాన్ని కలిగించారు. మధ్యాహ్న భోజనం స్వయంగా రుచి చూసి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఏరోబుకి ముత్యాలు చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యా శాఖ అధికారి కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి సోంబాబు, స్థానిక ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం కార్యక్రమ సమన్వయకర్తగా బౌరోతు శంకర్రావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి

**చదువు పట్ల శ్రద్ధ చూపించాలి**

**మోడల్ స్కూల్లో ముస్తాబ్ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.అర్జునరావు**



**మక్కువ, డిసెంబర్ 27, (మేజర్ న్యూస్) :** విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపించడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.అర్జునరావు సూచించారు. శనివారం మండలంలో ములక్కాయ వలస మోడల్ స్కూల్ ల్లో ముస్తాబు, ఆనందలహరి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థ చదువుల పట్ల శ్రద్ధ కనబరుచుతూ , ఉత్సాహంగా క్లాస్ ల్లో ఉంటూ, పాఠాలు శ్రద్ధగా వినాలన్నారు. ప్రతీ రోజు క్లాసులకు వెళ్లే ముందు పరిశుభ్రంగా ఉంటే, ఉపాధ్యాయులు చెప్పే విద్య కూడా బాగా అభ్యశించవచ్చన్నారు. ఆనంద లహరి కార్యక్రమంలో భాగంగా ఆయన పిల్లలతో పాటుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చంద్ర సాహు కుటుంబాన్ని పరామర్శించిన కొండబాబు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం లో జెట్టివారి వీధిలో ఇటీవల మరణించిన లక్ష్మి సాహు కుటుంబాన్ని టీడీపీ సీనియర్ నాయకులు పల్లా కొండలరావు పరామర్శించారు. కుటుంబంలోని వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని, మన రెండు కుటుంబాలు ప్రస్తుతం ఆ బాధలోనే ఉన్నాయని కానీ మనకు మనమే సర్దిచెప్పుకుని దైర్యంగా ఉండాలని సూచించారు. చంద్ర సాహు గారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, లక్ష్మి సాహు ఆత్మకు శాంతిని ఇవ్వాలని కోరుతున్నానని తెలిపారు.. అందులో బోగాది వెంకటరమణ,తమ్మారావు కూటమి నాయుకులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ 10వ తరగతి మోడల్ పేపర్లు పంపిణీ



**సీతానగరం డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం సబ్జెక్టు నిపుణులచే రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను శనివారం మండలంలోని సీతానగరం ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బొత్స ప్రసాదరావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా సామాజిక స్పృహతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. మండల శాఖ అధ్యక్షులు మర్రాపు గోవిందరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పంపిణీ చేసిన మోడల్ పేపర్లను విద్యార్థులందరూ బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు బూరాడ ఆదినారాయణ, మండల కౌన్సిల్ సభ్యులు గొర్లిపోలి నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట విరుద్ధం

**– వివాహానికి కనీస వయసు 18 సంవత్సరాలు**

**– రెండవ జిల్లా అదనపు జడ్జి ఎస్.దామోదరరావు**



**పార్వతీపురం, డిశంబర్ 27: మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమని, దానికి కఠిన శిక్షలు తప్పవని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు.శనివారం పార్వతీపురం రూరల్ తోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహానికి పాల్పడే వారికి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు.జిల్లాలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు గల బాలికల వివాహాలు జరుగకుండా అడ్డుకోవడం కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు కనిపిస్తే వెంటనే 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మాయికి వివాహం జరిపించాలంటే కనీస వయసు 18 సంవత్సరాలు నిండాలని, అప్పుడే బాలికలు మానసికంగా దైర్యంగా నిలబడగలదని తెలిపారు. బాలికలకు బాల్యంలోనే వివాహం జరిగితే, చిన్న వయసులోనే పిల్లలు పుట్టే అవకాశం ఉందన్నారు.దాని వల్ల పుట్టే పిల్లల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని పేర్కొన్నారు. చిన్న వయసులో వివాహమైన బాలికలకు పుట్టే పిల్లలు తక్కువ బరువుతో పుడతారని, ముందస్తు ప్రసవం వల్ల నవజాత శిశువుల జన్మించే అవకాశం ఉందని జడ్జి అన్నారు. చిన్న వయస్సు నుండే పోషకాహార, ఎదుగుదల లోపాలతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల బాల్య వివాహాలు ప్రోత్సహించకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటరావు, అప్ హెూల్డ్ సేవా సంస్థ ప్రతినిధి బి. సత్యనారాయణ, తోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీనియర్ అసిస్టెంట్ బి. ధనుంజయరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేపల పెంపకంతో అధిక ఆదాయం : ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట డిసెంబర్ 27మేజర్ న్యూస్ :** చేపల పెంపకం ద్వారా అధిక ఆదాయం సంపాదించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ అన్నారు. శనివారం పులిపుట్టి గ్రామంలోని చెరువులో చేప పిల్లలను పీవో విడిచిపెట్టారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ చేపలు పెంచడం ద్వారా అధిక ఆదాయంతో పాటు ప్రోటీన్ ఆహారం కూడా తినవచ్చని అన్నారు. చేపపిల్లల పెంపకంపై రైతులకు సూచనలు అందించాలని అన్నారు. శనివారం సీతంపేట మండలంలోని 34 చెరువులలో 56,800 చేప పిల్లలను విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బిబి మిశ్రా, టిడిపి నియోజక వర్గం ఇన్చార్జి భూదేవి, రాజబాబు, సవర తోట మొఖలింగం, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిభద్రలో గ్రామ "ముస్తాబు"పై భారీ ర్యాలీ

**– ఎంపీడీవో జి.పైడితల్లి ఆధ్వర్యంలో"ముస్తాబు"ర్యాలీ – సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, టిడిపి నాయకులు మరడాన తవిటి నాయుడు**




**గరుగుబిల్లి,డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ "ముస్తాబు"కార్యక్రమంను నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో శనివారం ఎంపీడీవో జి పైడితల్లి, సర్పంచ్ శెట్టి దివ్య లక్ష్మి, మరడాన తవిటినాయుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తదితరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అదే విధంగా గ్రామములోని ఆయా వీధులలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటి నాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి, సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తదితరులు పరిసరాలను పరిశుభ్రం చేశారు.అనంతరం జరిగిన సమా వేశంలో ఎంపీడీవో ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ గ్రామ ముస్తా బు కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. వ్యక్తిగత పరిశు భ్రత లక్ష్యంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి చేసిన వినూత్న ఆలోచనతో ప్రవేశ పెట్టిన చేపట్టిన "ముస్తాబు" కార్యక్రమంలో భోజనం చేసే ముందు ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ చేతులు కడుక్కోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు మాట్లా డుతూ పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి పిలుపు మేరకు గ్రామ పంచాయతీల పరిధిలో "ముస్తాబు"కార్యక్రమంను విజయవంతం చేసేందుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు, పంచాయతీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు, వెలుగు వివోఏ వెలగాడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య విద్యార్థుల పట్ల జాగ్రత్తల అవసరం

## – గృహధారిత విద్యార్థిని పరిశీలించిన ఎంఈఓ



**తెర్లాం, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం సహిత విద్య విభాగం ద్వారా గృహదారిత విద్యలో భాగంగా రంగప్ప వలస గ్రామ విద్యార్థి ఇంటికి వెళ్లి మానసిక ఆరోగ్య స్థితిని పరిశీలించారు. శనివారం వెలగవలస గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న రంగప్ప వలస గ్రామానికి చెందిన చప్ప మధు తండ్రి లక్ష్మణరావు గృహాన్ని సందర్శించి ఆ విద్యార్థి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నరాల సంబంధమైన వ్యాధితో బాధపడుతున్నాడు కాళ్లు చేతులు నరాలు సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని తల్లిదండ్రులకు సూచించారు. వైద్యాధికారి ఫిజియోథెరపీ వైద్య సేవలు అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థి యొక్క మానసిక శారీరక ఆరోగ్యం పట్ల కూడా తల్లిదండ్రులు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. విద్యార్థికి ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న అన్ని రకాల సౌకర్యాలు అడ్వాన్స్ ద్వారా తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమములో ఆయనతోపాటు సహిత విద్య ఉపాధ్యాయులు ఏ సూర్యారావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగో విడత భూ సర్వే ప్రారంభం

## – పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసిన ఉపతాహసిల్దార్ గొంగాడ




**తెర్లాం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే నాలుగో విడతలో భాగంగా పలు గ్రామాల్లో ఉప తాసిల్దార్ గొంగాధ సత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రచారాన్ని విస్తృతంగా చేశారు. శనివారం నందబలగ ఎంఆర్ అగ్రహారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి తద్వారా భూ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ప్రచార కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల యొక్క భూములను సమగ్రంగా పరిశీలించి కొలతలు జరిపి తద్వారా హక్కులు కల్పించే విధంగా సర్వే చేపట్టడం జరుగుతుందని అందుకు రైతులు ముఖ్యంగా సంబంధిత అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఉంటున్నా సర్వే నెంబర్లు పట్టాదారు పాసుపుస్తకాలు పొంతన లేకుండా ఉన్నాయని వాటిని సరిచేసి మీ భూమికి మీకు హక్కు అందించే విధంగా ప్రభుత్వం ఈ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం భూములను ఆయా యజమాను ప్రాప్తికి అందించేందుకు బృహత్తరమైన ఈ కార్యక్రమం చేపట్టిందని అందుకు రైతులు సర్వదా ఈ పథకాన్ని సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మండల సర్వే యర్ విఆర్వోలు విఆర్ఏలు గ్రామ సర్పంచ్ ప్రజాప్రతినిధులు ఆ గ్రామాల సంబంధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు పాలన గుర్తుకు తెచ్చిన యువనేత రామమల్లిక్ నాయుడు



**మెరకముడిదాం /గరివిడి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్ మాలిక్ నాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు చేపట్టిన ప్రజల వద్దకు పాలనను గుర్తుకు తెచ్చారు. ఆయన ఆశయాలకు యువనేత రామమల్లిక్ నాయుడు సార్ధకతను చేకూర్చారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పేదల కోసం అందిస్తున్న సహాయనిధి చెక్కులను గ్రామాల్లో తిరిగి ఇంటి వద్దనే చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్న మాలిక్ నాయుడును బాధితులు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం గరివిడి మండలం అప్పన్నవలసలో రూ. 14 లక్షలతో పాఠశాల గదులకు శంకుస్థాపన తో పాటు కందిపేట, శివరాం, గరివిడి టౌన్ లబ్ధిదారులకు భారీ ఆర్థిక సాయంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆశయాలే లక్ష్యంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. గరివిడి మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి, అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఆపదలో ఉన్న అనారోగ్యం తో బాధ పడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం తో బాధితులు రామ్ మాలిక్ నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల అభివృద్ధికి అప్పన్నవలస గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రూ. 14 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు ఆయన శంకుస్థాపన చేశారు. విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు సహకారంతో మండలంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గరివిడి టౌన్ వినాయక కాలనీ తత్రాజు .శారద కు మంజూరైన రూ. 2,00,303 ల భారీ ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. కందిపేటలో మీసాల. రూపకు మంజూరైన రూ. 24,372 ల చెక్కును అందజేశారు.

**శివరాం గ్రామం:** పిన్నింటి ధనలక్ష్మి గారికి రూ. 20,000 మరియు గొర్లె. రవణమ్మ రూ. 20,000 ల చెక్కులను పంపిణీ చేశారు. గతంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి నేరుగా వారి ఇళ్ల వద్దకే సాయం అందిస్తోందని పేర్కొన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న స్థానిక ఎమ్మెల్యే శ్రీ కిమిడి కళావెంకటరావు గారికి, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే నిర్వహణ




**బాడంగి, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ పీఓ వరహాలమ్మ ఆదేశాల మేరకు శనివారం ఈసీసీఈ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ, రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఏ. శ్రీదేవి, రామచంద్రపురం సెక్టార్ సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో ఆయా సెక్టార్ పరిధుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఆటలు, పాటలు, చప్ప అటల ద్వారా శారీరక, మానసిక అభివృద్ధిపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లల అభివ ృద్ధిలో ఆటలు, పాటలు కీలక పాత్ర పోషిస్తాయని తల్లిదండ్రులకు వివరించారు. అలాగే చిన్న వయసులోనే సరైన పోషణ, చదువు అలవాట్లు, మంచి ప్రవర్తనను అలవర్చుకుంటే పిల్లలు భవిష్యత్తులో ఉత్తమ స్థాయికి ఎదగగలరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కొరత అధిగమించేందుకు కొత్త బోరు ఏర్పాటు



**పూసపాటిరేగ, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటిరేగలో నీటి కొరతను అధికమించేందుకు పంచాయతీ చర్యలు చేపట్టింది. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రెండు రక్షిత మంచినీటి పథకాలు ఉన్నప్పటికీ ఒక మంచి నీటి పథకం చేరడంతో శివారు గ్రామాలకు తాగు నీటి సమస్య పెద్ద భారంగా మారింది. దీనితో సర్పంచ్ సీతారాం చొరవ తీసుకొని తాగునీటి ఎద్దడిని అరికట్టేందుకు కార్పికల్లాలు, పాత గుడ్డెలకు ప్రత్యేక బోరును ఏర్పాటు చేసే చర్యలను పంచాయితీ చేపట్టింది. అందులో భాగంగా సర్పంచ్ సీతారాం బోర్ వాహనాన్ని ఆ ప్రదేశానికి తరలించి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. బోర్ ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్య తీరుతుంది అన్న శాభావాన్ని సర్పంచ్ సీతారాం వ్యక్తం చేశారు.

# నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలి

## – ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం తక్షణమే జిందాల్ నిర్వాసితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు శనివారం బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు చేపట్టిన నిరసనలు, నిరాహార దీక్షలు 196వ రోజు నిర్వాసితులతో కలసి చల్లా జగన్ మాట్లాడుతూ ఒకవైపు తాము న్యాయస్థానంలో పోరాడుతుంటే, కంపెనీ యాజమాన్యం పోలీసుల అండతో రెచ్చిపోతోందని మండిపడ్డారు. ప్రభుత్వం మౌనంగా ఉండటం వల్లే తమ పంట పొలాలు నాశనమయ్యాయని వారు ఆరోపించారు.తమ భూముల్లో ప్రవేశించిన జిందాల్ యాజమాన్యం ను తక్షణమే బయటికి పంపించి ,తమ భూములు తమకి అధికార పూర్వకంగా ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిందాల్ నిర్వాసితులు, స్థానిక రైతులు మరియు నిర్వాసితులు పాల్గొన్నారు.

# జనవరి 2 నుండి రీసర్వే



**శృంగవరపు కోట (మేజర్ న్యూస్) :** జనవరి రెండో తేదీ నుంచి రీసర్వే నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని కొట్టం గ్రామంలో గ్రామ సర్పంచ్ బాల సన్యాసమ్మ అధ్యక్షతన శనివారం రి సర్వే గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో తహసీల్దార్ శ్రీనివాసరావు గ్రామసభ నుద్దేశించి ప్రసంగిస్తూ రైతుల భూములు రిసర్వే జనవరి 2 నుండి కొట్టంలో ప్రారంభిస్తామని ,రైతుల ఫోన్ నెంబర్స్ తో వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేశామని, ప్రతిరోజు సర్వే చేయాదాల్చిన భూముల సర్వే నెంబర్స్, రైతులపేర్లుతో వాట్సప్ గ్రూప్ పెడతామన్నారు.

దండోరా వేస్తామన్నారు. కొట్టంలో 2600 ఎకరాల్లో 1955 మంది రైతులు సాగుచేస్తున్న పెద్ద గ్రామం రైతులు రిసర్వేలో పాల్గొని మీ భూములు, పేర్లు రికార్డులో నమోదు చేయించుకొని పట్టాదారు పాస్ బుక్‌లు ఉచితంగా పొందాలని రైతులకు తెలిపారు.జనసేన ఏస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ, ఎన్నో ఏళ్లుగా భూమి సమస్యలు పెండింగ్లో ఉండటం వలన కూటమి ప్రభుత్వము రిసర్వే ద్వారా రైతుల భూమి సమస్యలకు శాశ్వత పరిస్కరము చేయుటకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చిందన్నారు .ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం రైతులతోకలసి రిసర్వ్ లో రైతులు పాల్గొవాలని నినాదాలు చేస్తూ గ్రామములో ర్యాలీ చేశారు.అనంతరం తహసీల్దార్, సచివాలయం వెళ్లి సిబ్బంది పని తీరు పరిశీలించారు.ధాన్యం శేఖరన ప్రక్రియ సమస్యలు గురించి ఆర తీశారు. ఈ కార్యక్రమములో రిసర్వే డి.టి.కీర్తన మండల సర్వేయర్ రామం, వి.ఆర్.ఓ.విలేజ్ సర్వేయర్ హరిబాబు, రామం సచివాలయ సిబ్బంది,టీడీపీ నాయకులు, నారాయణ మూర్తి, సత్యనారాయణ, జనసేన నేత కొల్లి సురేంద్ర, రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# నివురుగప్పిన నిప్పులా అధికార పార్టీలో అసమ్మతి!

**– పదవులు పందేరంతో పడగ విప్పిన అసమ్మతులు! – అధికార పార్టీకి వ్యతిరేకంగా నాలుగు పంచాయతీలు! – ఎన్నికల ముందు ఏ క్షణమైనా పార్టీ మారేందుకు సిద్ధం.!**



**మెరకముడిదాం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల అధికార పార్టీలో అసమ్మతుల బెడద తారాస్థాయికి చేరుకుంది. అధికార పార్టీ అయినందున అవసరాలకు బయటకు గుంభనంగా కనిపించినా, ఆ అసమ్మతులు మాత్రం తిరిగి సెట్టయ్యే అవకాశాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. పెవికాల్ పెట్టి అతికించినా ఆ మనస్పర్థలు పోయే అవకాశాలు దరి దాపుల్లో కనిపించడం లేవు. అధికార పార్టీలో అన్ని విధాలా అవమానాలకు గురైన నాయకులు ఆరు ఎంపీటీసీల పరిధిలో ఉన్నారు.

ఇప్పటి వరకూ నాలుగు ఎంపిటిసిల పరిధిలోని వారు బయటకు వచ్చేశారని వినికిడి. ఆ విషయం అధికార పార్టీ నేతలుకు తెలిసినా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నని పబ్లిక్ టాక్‌గా వినిపిస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగి అసమ్మతులు పార్టీ మారితే అధికార పార్టీకి పూడ్చుకోలేని స్థాయిలో అగాధం ఏర్పడే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. మండలంలో ప్రస్తుతం అధికార పార్టీలో చోటుచేసుకున్న పరిస్థితితులను బట్టి రాజకీయ విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పరిస్థితులు అనుకూలించక పార్టీ మారకపోయినా, పార్టీలో ఉండి పార్టీ ఓటమికి పనిచేయాలని కృత నిశ్చయంతో అసమ్మతులు ఉన్నట్లు బహిరంగంగానే గుస గుసలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఇప్పటి వరకు ఒక లెక్క, ఇకపై మరో లెక్క అన్నట్లు అసమ్మతులు పావులు కదుపుతున్నారు.

నివురుగప్పిన నిప్పులా ఉన్న" అవసరాలు కోసం" కొందరు అసమ్మతులు ఎన్నికల వరకూ పార్టీని అంటి పెట్టుకుంటూ కాచుకూర్చున్నారు తప్ప, పార్టీ పై ప్రేమతో కాదని ఈ అసమ్మతులకు నాయకత్వం వహిస్తున్న ఒక నాయకుడు "మేజర్ న్యూస్"వద్ద వ్యాఖ్యా నించడం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఇప్పటి వరకూ ఉన్న సమాచారం మేరకు అధికార పార్టీలో కొనసాగేందుకు ఆ నాలుగు పంచాయతీల నాయకులు ససేమీరా ఇష్టపడడం లేదు. బయటకు అదేమీ లేదని అధికార పార్టీ నేతలు చెప్పుకోస్తున్నా, పెవికాల్ పెట్టి అతికినా కలిసే అవకాశాలు లేవని అసమ్మతులు మనసులో మాటగా ఉంది. ఈ విషయాన్ని మరొక సీనియర్ టిడిపి నేత ఒకరు "మేజర్ న్యూస్" వద్ద వ్యాఖ్యానించారు కూడా. ఇంకొక నేత ఒకడుగు ముందుకేసి తమ రాజకీయ జీవితం ఎలా ఉన్నా, తమకు జరిగిన అవమానానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతకు పదిరెట్లు పగ తీర్చుకోవడానికి కంకణం కట్టుకొని అదే పనిగా పావులు కదుపుతున్నట్లు సమాచారం ."రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు ను ఓడిస్తే"గానీ తమకు గుర్తింపు ఉండదని అసమ్మతుల ఆలోచనగా ఉంది. ఈ నాలుగు పంచాయతీ లలో రెండు ఎంపీటీసీల పరిధిలో అసమ్మతులు ఇద్దరు ఇప్పటికే బయటకు వచ్చేశారు. మిగిలిన ఇద్దరు లావాదేవీలు చూసుకొని బయటకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. మరో రెండు ఎంపీటీసీల పరిధిలో గల పంచాయితీ ల నాయకులు అసమ్మతుల బాటలోనే ఉంటూ, అప్పటి పరిస్థితితుల బట్టి నిర్ణయాలు తీసుకోవాలని యోచిస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది.

## గంటా కుటుంబీకులకు మంత్రి సంధ్యారాణి పరామర్శ

**రామభద్రపురం, డిసెంబరు 27 (మేజర్ న్యూస్) :** మండలంలోని బూసాయవలస గ్రామానికి చెందిన సాలూరు సమితి మాజీ అధ్యక్షుడు గంటా తిరుపతిరావు కుటుంబీకులను రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శనివారం పరామర్శించారు. ఈ నెల 24వ తేదీన ఆయన అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన భార్యరవణమ్మను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. గంటా తిరుపతిరావు సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రాజకీయాలలో మచ్చలేని నాయకుడిగా, విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన గంటా తిరుపతిరావు మృతి ఈ ప్రాం తానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపి ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, నర్సాపురం సర్పంచ్ కోట వెంకటనాయుడు, రోంపల్లి యా.పి టి.సి.. బి శంకరరావు. పాతరేగ మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనివాసరావు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు



**రామభద్రపురం, డిసెంబరు 27 (మేజర్ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించినా, చేసినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ అజురఫీజాన్ హెచ్చరించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం టీఎంపిఓఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో చైల్డ్ మేరేజ్ కమిటీలు పటిష్టంగా ఉండాలని సూచించారు. ఎక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నట్టు సమాచారం అందిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. అలాగే మండలంలో ఎక్కువగా టీనేజ్ ప్రెగ్నెన్సీస్ ఎక్కువగా ఉన్నాయని, దీనికి బాల్య వివాహాలే కారణమని అన్నారు. అలాగే ఈ సందర్భంగా బాల్య వివాహాలపై కిశోర్ బాలికలకు డిబేట్, ఎస్సే రైటింగ్ నిర్వహించి బహువ ఎతులు అందించారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త మొబైల్ల్లు అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వరహాలమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, ఎంపీడీవో ఎం.రత్నం, ఎన్జీవో బెజ్జిపురం జిల్లా కోఆర్డినేటర్ ఝాన్సి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికలో ప్రజల నుంచి స్వయంగా పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** సత్వర ప్రయోజనం కల్పించడానికి ప్రత్యేక కార్యచరణ అవలంబిస్తున్నామని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు శనివారం లక్కవరపు కోటలోని తన క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో "ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే కి సమర్పించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అనేక సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు. ఇళ్ల స్థలాలు,పెన్షన్స్, రెవిన్యూ అంశాలు, సంక్షేమ పథకాలకు లబ్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై 106 వినతులు పెద్ద ఎత్తున రావడం జరిగింది. తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలపై సంబంధిత పై అధికారులకు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించేలా స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దోకుల అచ్చెం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, తెలుగు యువత రాయవరపు శంకర్, మండల సెక్రటరీలు చల్లా వెంకటరావు, పొట్నూరు సాయిరాం, బీజేపీ నాయకులు సూర్యారావు, డెక్క దేముడు నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, కన్నబాబు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్, క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,కాళీ దాస్, గొర్రిపోటు రాము, జాగరపు రాము, మోపాడ కోటి,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న అపరాల పంటకు నీమాస్త్రం వినియోగంపై రైతులకు అవగాహన



**బాడంగి, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** మండలంలోని పాల్తేరు ఎన్ఎంఎన్ఎఫ్ గ్రామంలో రైతు కొండ్రు సూరప్పయ్య తన మొక్కజొన్న అపరాల పంటకు శనివారం ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎం టి వై ఈశ్వరరావు పది డ్రమ్ముల నీమాస్త్రాన్ని స్వయంగా తయారు చేశారు. ఈ నీమాస్త్రం వినియోగంతో రసం పీల్చే పురుగులు, గుడ్డు దశలోనే పురుగులను అరికట్టవచ్చని ఆయన తెలిపారు.మొక్కజొన్న అపరాల పంటకు ప్రతి రైతు కూడా నీమాస్త్రాన్ని పిచికారీ చేయాలని సూచించారు. ఒక ఎకరా పంటకు సుమారు 200 లీటర్ల నీమాస్త్రం సరిపోతుందని తెలిపారు. రసాయన మందుల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతుల్లో పంటలను రక్షించుకోవడం వల్ల ఖర్చులు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ టీ.ధనలక్ష్మి పలువురు రైతులు పాల్గొన్నారు.

## పోషకాహారం మంచి ఆరోగ్యంపై అవగాహన



**బాడంగి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** బాడంగి మండలంలోని పూడి వలస గ్రామంలోబాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు శ్రీమతి మాధురి శ్రీమతి సంతోషి ముఖ్య అతిథులుగా వచ్చి పోషకాహారం మంచి ఆరోగ్యం పై అవగాహన కల్పించారు తదుపరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# పంచాయితీ విభజనకు గ్రామ సభ తీర్మానం తప్పని సరి!



## అపోహలు నమ్మవద్దు ఇంచార్జి ఎంపీడీఓ వివరణ

**మెరకముడిదాం డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** ఇటీవల మండలంలో గల కొర్లాం గ్రామ పంచాయతీ లో జరిగిన గ్రామ సభ తీర్మానం వేగిపోవడంతో పలు అపోహలు వచ్చాయి. దీనిపై "మేజర్ న్యూస్" అడిగిన ప్రశ్నకు మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి వివరణ ఇచ్చారు. తీర్మానం లేకుండానే విభజన చేయొచ్చన్న పుకార్లు పై మండల పరిషత్ కు సంబంధం లేదని అన్నారు. గ్రామ సభ తీర్మానం గానీ, గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా పంచాయతీ విభజన సాధ్యం కాదని అందుకు ప్రభుత్వ నిభందనలు సహకరించవని అన్నారు. దీనిపై ఎవరికీ అపోహలు వద్దని తెలియజేశారు. తీర్మానం లేకుండా విభజన అనేది అసాధ్యమని అన్నారు. అధికారులుకు సంబంధం లేకుండా బయట చేసుకున్న ప్రయత్నాలకు తమకు సంబంధం లేదని సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. దీంతో తీర్మానం లేకుండా, విభజన చేయాలనుకున్న నాయకులు నేతలు ఆగ్రహం తో ఊగిపోతున్నట్లు తెలియ వచ్చింది. ఎలాగైనా కొర్లాం పంచాయతీ విభజన కు సంబంధించి ఆరు నూరైనా, నూరు సరైనా తీర్మానం లేకుండానే పంచాయితీ విభజనకు క ృతనిశ్చయంతో ఉన్నట్లు సమాచారం. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వ నిభందనలు జలక్ ఇవ్వడం తో నేతల ప్రయత్నాలు ఫలించే అవకాశం లేదని తెలుస్తోంది. తీర్మానం ఓడి పోవడంతో పంచాయితీ తీర్మానం గానీ, గ్రామ సభ తీర్మానం గానీ లేకుండానే పంచాయతీ విభజన చేయాలని నేతలు అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు సాక్షాత్తూ, కొర్లాం పంచాయతీ నాయకుల నుండే సమాచారం" మేజర్ న్యూస్ "కు అందింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విభజన చేస్తే న్యాయ స్థానం ను ఆశ్రయిస్తామని తీర్మానంనకు వ్యతిరేకం తెలిపిన కొర్లాం పంచాయతీ పాలక వర్గం సమాయత్తం అవుతోంది. విభజన ప్రాసెస్ చేయవలసిని అధికారులు ఏమి చేస్తారో! కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

**మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి వివరణ :** గ్రామపంచాయతీ తీర్మానం గాని, గ్రామసభ తీర్మానంగానీ రాధా రెండింటిలో ఏ ఒక్క తీర్మానం కూడా లేకుండా పంచాయతీ విడదీయడం నిబంధనలకు విరుద్ధమని మని మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి మేజర్ న్యూస్కు వివరణ ఇచ్చారు. బయట వ్యక్తులు చెప్పిన మాటలకు తమకు సంబంధం లేదని అన్నారు.

# కూటమి విమర్శలు 'కళా' విహీనం

## నియోజకవర్గ అభివృద్ధి పట్టని వాళ్లు వైసీపీపై విమర్శల



**చీపురుపల్లి డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి నియోజకవర్గం అభివ ృద్ధి పట్టని కూటమి నాయకులు కూడా వైసీపీ నాయకులను విమర్శించడం విడ్డూరంగా ఉందని, విమర్శలు కూడా 'కళా ' విహీనంగా ఉన్నాయంటూ వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ద ృష్టి పెట్టేలా చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు వ్యవహరించాలని వైసీపీ నాయకులు హితవు పలికారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు పత్రికా సమావేశాలు పెట్టి వైసీపీ నాయకులు మీద విమర్శలు కాకుండా నియోజకవర్గం సమస్యలు మీద దృష్టి పెడితే ప్రజలు ఆనందిస్తారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారా యణలపై పత్రికా సమావేశంలో విమర్శలు చేస్తూ వారిపై రాజద్రోహం కేసు పెట్టాలని మతిలేని మాటలు కళా వెంకటరావు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రులు చేయలేని రీతిలో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, పీహెచ్సి ఉప కేంద్రాలు పెట్టి మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపించినందుకు జగన్మోహన్ రెడ్డి మీద రాజద్రోహం కేసు పెట్టాలా అంటూ ప్రశ్నించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేసి ఇంగ్లీష్ మీడియం పెట్టి పేదపిల్లలకి మంచి చదువులు చదివించి సీబీఎస్సీ సిలబస్ పెట్టి మంచి విధ్య అందించిన బొత్స సత్యనారాయణ మీద రాజద్రోహం కేసు పెట్టాలా అని విమర్శించారు. బ్యాంకు లను కొల్లగొట్టిన వైట్ కాలర్ నేరస్తుడిని డిప్యూటీ స్పీకర్గా పెట్టిన వారు నీతులు మాట్లాడుతారా, తీవ్ర వాదులు కన్నా ఘోరంగా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా కూటమి చేసిన అరాచకం ప్రజలు గమనిస్తున్నారన్నారు. చీపురుపల్లి నియోజకవర్గానికి ఎన్నికల సమయంలో ఆర్ఈసిఎస్ను కొనసాగిస్తామంటూ ఇచ్చిన హామీని కూడా అమలు చేయని తెలుగుదేశం పాలకులు వైసీపీ నాయకులను విమర్శించే హక్కు లేదన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను పక్కతోవ పట్టించి గద్దెనెక్కిన కూటమి పాలకులు చేసిన మోసాలకు జైల్లోకి పంపిస్తే రాష్ట్రంలో ఏ ఒక్క జైలు సరిపోదని వారు ఎద్దేవా చేశారు . ఇప్పటికైనా ప్రజా సంక్షేమం, అభివ ృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు పతివాడ రాజారావు, రఘుమండ త్రినాధరావు, గవిడి సురేష్, పేరిపి సర్పంచ్ పృధ్వి, ముజుకిర్, రేవల్ల సత్తిబాబు, మీసాల రమణ, వెంకీ పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీ, సాహితీ నగర్లో రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, జగన్నాథపురం పంచాయితీలో ఉన్న "టీచర్స్ కాలనీ" మరియు "సాహితీ నగర్లో" నూతన రోడ్డు పనులకు శనివారం సాయంత్రం గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) భూమిపూజ నిర్వహించారు. ఉపాధి హామీ నిధులు రూ. 50 లక్షలతో ఈ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.. టీచర్స్ కాలనీ లో రెండు రోడ్లకు గాను రూ35 లక్షలు మరియు సాహితీ నగర్ లో ఒక రోడ్డుకు రూ15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి, ఎంపీటీసీ రౌతు తిరుపతి, ఎంపీపీ శ్రీమతి శంబంగి లక్ష్మీ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రతినిధి శంభంగి వేణుగోపాల్ నాయుడు, అధికారి ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ మౌళీశ్వరరావు, జగన్నాథపురం సర్పంచ్ శ్రీమతి బొద్దల పద్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## యుటియఫ్ మండల కౌన్సిల్ సమావేశాలు.. బొబ్బిలి పట్టణ, మండల శాఖల నూతన కార్యవర్గ ఎన్నిక




**బొబ్బిలి, డిసెంబర్ 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండల కౌన్సిల్ సమావేశం స్థానికి మున్సిపల్ పాఠశాలలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర నాయకులు విజయ గౌరి మాట్లాడుతూ ఉపాధ్యాయులను భోధన కు పరిమితం చేసి యాప్ ల భారం తగ్గించాలని, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించాలని కోరారు అనంతరం యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది బొబ్బిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులుగా మహేష్, స్వామి నాయుడు అలాగే బొబ్బిలి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులుగా స్వామి నాయుడు, శ్రీనివాసరావు ఎన్నిక కాబడ్డారు. విద్యారంగా అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో యుటియఫ్ నాయకులు బి.రమేష్, కృష్ణదాస్, రామకృష్ణ, అనేం శ్రీనివాసరావు, మహేష్, అనంతరావు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు 5జి మొబైల్ ఫోన్లతో సులభంగా సేవలు



**చీపురుపల్లి డిసెంబర్27 (మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. శనివారం చీపురుపల్లి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, అంగన్వాడీ కార్యకర్తలకు ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని 175 కేంద్రాలకు మంజూరైన సెల్ఫోన్లను కార్యకర్తలకు పంపిణీ చేశారు. అంగన్వాడీ సేవలను మరింత వేగవంతం చేసేందుకు డిజిటలైజేషన్ వైపు అడుగులు వేసేందుకు ప్రభుత్వం 5జి ఫోన్లను పంపిణీ చేస్తోందని రామ మల్లిక్ నాయుడు తెలిపారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలను మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా ఉన్నతీకరించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, దీనివల్ల వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఎంతో చొరవతో పనిచేస్తోందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, జనసేన నాయకులు విసినగిరి శ్రీనివాసరావు, సిడిపిఓలు పి నాగమణి, ఆరుద్ర, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలి

### – ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్





**పార్వతీపురం రూరల్, డిసెంబర్27 :మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో బాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు ఆదేశించారు. అడ్డాపుశీలలో ఎంపియుపి పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల్లో ఇప్పటివరకు ఎంత మందికి స్క్రీనింగ్ జరిపారు. గుర్తించిన సమస్యలు ఆన్లైన్ నమోదు తీరు నిశితంగా తనిఖీ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ వివరాలన్నీ రికార్డుల్లో పొందుపర్చాలని, హెల్త్ కార్డులో, ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. పుట్టుకతో ఎదుగుదల క్రమంలో లోపాలు, ఆలస్యాలు, వైకల్యాలు,వ్యాదులు మొదలగు 4డిలు గుర్తించడంలో దృష్టి సారించి స్క్రీనింగ్ నిర్వహిస్తూ నిర్దేశించిన సమయానికి విద్యార్థులందరికీ ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. వైద్య సిబ్బంది గుర్తించిన లక్షణాలున్న వారిని వైద్యాధికారులు సకాలంలో పరీక్షలు జరిపి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య అంశాలపై వారికి గల పరిజ్ఞానాన్ని గమనించారు. పలు ఆరోగ్య సూత్రాలను తెలియ జేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు(ఇంచార్జ్) కె.గౌరినాథ్, సూపర్వైజర్ జయగౌడ్, ఏఎన్ఎమ్ కాత్యాయని, ఉపాధ్యాయ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# జంఝావతి ఆయకట్టు గ్రామాలలో కమిటీలు ఏర్పాటు

## – జంఝావతి సాధనకు రైతులు కదలి రావాలి – సాధన సమితి ప్రతినిధులు మాలతీకృష్ణమూర్తినాయుడు




**గరుగుబిల్లి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వాలు దిగొచ్చి సమాధానాలు చెబుతాయని జంఝావతి సాధన సమితి అధ్య క్షులు చుక్క భాస్కరరావు అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు,హిక్కిం వలస, గొట్టివలస తదితర గ్రామా లలో శనివారం జంజావతి సాధన సమితి ప్రధాన కార్యదర్శి పల్లి రాజ గోపాలనాయుడు, కార్య నిర్వాహక కన్వీనర్లు మరిశర్ల మాలతీ కృష్ణ మూర్తినాయుడు,చుక్క పారినాయు డు తదితరులు గరుగుబిల్లి మండ లంలోని పెద్దూరు, హిక్కింవలస, గొట్టివలస తదితర గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లోని గ్రామ పెద్దలు మరియు రైతులు జాగాన అప్పలనాయుడు,దత్తి సింహాచ లంనాయుడు, పెంట భాస్కరరావు, గొట్టాపు సూర్యనారాయణ, పెద్దింటి పూర్ణచంద్రరావు, బోను ధనంజయ రావు,పెద్దింటి నాగేశ్వరరావు,కర్రి సీతమునాయుడు, బోను మధు సూదనరావు, మర్రాపు వెంకట తిరుమలప్రసాద్, మర్రాపు తిరు పతిరావు, గంట ధనుంజయనా యుడు తదితరులను కలిసి 50 ఏళ్లుగా రైతులను నిరాశపర్చిన సమస్యపై చర్చించారు.రైతులు అడగరు అన్న అలుసుతోనే పాల కులు అధికారులు స్పందించడం లేదని, పాలకులు ఎన్నికల హామీ గానే చూస్తున్నారు తప్ప జంఝావతి ని పూర్తి చేయటం లేదన్నారు. రైతులందరూ ఏకమై జంజావతి సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాధన సమితి సభ్యులు అన్నారు కాబట్టి రైతులందరూ జంఝావతి కోసం ప్రశ్నించాలన్నారు.అప్పుడే ప్రభు త్వాలు దిగి వచ్చి సమాధానం చెబుతాయన్నారు. బాధిత గ్రామాల అయకట్టు రైతులందరూ తరలి రావాలన్నారు.జంఝావతి సాధనకు ఇదే మంచి తరుణమన్నారు.బాధిత గ్రామాల రైతులతో సమితులు ఏర్పా టు చేయటం జరుగుతుందన్నారు. త్వరలో సమావేశాలు, సాధన దీక్షలు ఉంటాయన్నారు.రైతులు సమితి నాయకులు పాల్గొన్నారు.

# నిర్ధేశించిన సమయంలోగా సర్వేలు పూర్తి చేయాలి

## – సచివాలయ సిబ్బందికి దిశ నిర్దేశం చేసిన ఎంపీడీవో పైడితల్లి

**గరుగుబిల్లి, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** పలు కార్యక్రమాలకు సంబం ధించి గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న సర్వేలను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి గ్రామ సచివా లయాల సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో శనివారం పంచా యతీ కార్యదర్శులతో పాటు గ్రామ సచివాలయలలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు ,వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితర సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ పంచా యతీల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు సర్వేలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈమేరకు ప్రస్తుతం చేపడుతున్న సర్వేలను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా గ్రామ సచివాలయం సిబ్బంది పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అదే విధంగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న ముస్తాబు కార్యక్రమ మును విజయవంతం చేసేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు.గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్యం మెరుగు



పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యదర్శు లకు తెలియజేశారు. ఈసమావేశం లో మండల పరిషత్ డిప్యూటీ ఎంపీ డీవో ఎల్ గోపాలరావు, సీనియర్ సహాయకులు పాండ్రంకి శ్రీనివాస రావు,గ్రామ పంచాయతీ కార్యద ర్శులు బంటు అప్పారావు,సూరు శ్రీనివాసరావు, తిరుపతి భాస్కర రావు, నీరస రవికుమార్, అద్దూరి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 2నుండి 7 వరకు కొత్త పట్టాదార్ పుస్తకాలు పంపిణీ : రీ సర్వే డిటి శ్రీవిద్య

**సీతంపేట డిసెంబర్ 27మేజర్ న్యూస్ :** రీ-సర్వే పూర్తైన గ్రామాలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం 02.01.2026 నుండి 07.01.2026 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించవలసినదిగా ఆదేశించడమైనదని రీ సర్వే డిటి శ్రీవిద్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రింది సూచనలను కచ్చితంగా పాటించాలన్నారుపంపిణీ చేయబడే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాల వివరాలను వెబ్ల్యాండ్లో నమోదైన పట్టాదారుల వివరాలతో పూర్తిగా సరిపోల్చి (క్రాస్ వెరిఫికేషన్) నిర్ధారించాలి.సంబంధిత పట్టాదారునికి బయోమెట్రిక్ ధృవీకర న ద్వారా మాత్రమే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయబడినట్లు నిర్ధారించాలి. ఇందుకోసం అవసరమైన ఆథెంటికేషన్ పరికరాలను ముందుగానే కార్యాచరణకు సిద్ధంగా ఉంచాలి. పంపిణీ ప్రక్రియను వీఆర్ఓల ద్వారా ఆన్లైన్ ఈ-కేవైసీ అప్లికేషన్ ద్వారా నిర్వహించాలి. (వినియోగదారుల మాన్యువల్ జత చేయబడింది). లబ్ధిదారుల నుండి సరైన అంగీకారాన్ని తప్పనిసరిగా ఒక ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలి.పాత పట్టాదారు పాస్ పుస్తకాలు తప్పనిసరిగా తిరిగి సేకరించాలి. రీ-సర్వే పూర్తైన గ్రామాలలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ విషయమై విస్తృత ప్రచారం కల్పించాలి.కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సజావుగా మరియు పారదర్శకంగా జరిగేందుకు, ప్రజాప్రతినిధులు మరియు లబ్ధిదారులు సహా అన్ని భాగస్వాములకు ముందుగానే షెడ్యూల్ వివరాలను తెలియజేయాలని శ్రీవిద్య తెలిపారు

**పట్టాదారు పాస్ పుస్తకాలు షెడ్యూల్ ఇదే :**

జనవరి 2న గడి గుడ్డి, పనుకువలస 3వ తేదీన చినరామ, కిరప,5వ తేదీన అడ్డాకుల గూడ, కొండపేట , 6వ తేదీన మేక వ, ఓబ 7వ తేదీన బర్న గ్రామాల్లో రచ్చ బండ వద్ద పాస్ పుస్తకాలు పంపిణీ జరుగు తుందని డిటి శ్రీవిద్య స్పష్టం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కార్యాలయంలో పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ చేతుల మీదుగా మండలంలోని ఆర్దలి గ్రామానికి చెందిన భూగత శంకర్రావు గారికి(164000) లక్ష అరవై నాలుగు వేల రూపాయలు చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు, పాలకొండ ఎంపీపీ ప్రతినిధి బొమ్మాలి సుధాకర్ రావు , వైస్ ఎంపీపీ వాకముడి అనిల్ కుమార్, పాలకొండ కూటమి కీలక నాయకులు జాడ శ్రీధర్, అర్దలి గ్రామానికి చెందిన (పివిఆర్) పోగిరి వెంకటరమణ , కోడి శ్రీహర్ రావు, మజ్జి శ్రీనివాసరావు, పాలకొండ కూటమి నాయకులు పాల్గొన్నారు. పార్టీలకతీతంగా గౌరవ శాసనసభ్యులు నిమ్మక జయ క ృష? నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకునే ఈ విధానానికి పాలకొండ నియోజకవర్గ ప్రజలందరూ పార్టీలకతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పులిపుట్టి గ్రామ సమస్యలు పరిస్కరిస్తా

## – టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి భూదేవి



**సీతంపేట డిసెంబర్ 27మేజర్ న్యూస్ :** సీతంపేట మండలంలోని పులిపుట్టి గ్రామ పంచాయతీ లో గ్రామస్థులు గ్రామ సమస్యలను పాలకొండ నియోజకవర్గ తెలుగు దేశ పార్టీ ఇన్చార్జి పడాల భూదేవికి వారు పడుతున్న గ్రామ సమస్యల గూర్చి తెలియజేశారు. గ్రామంలో అనేక మందికి హౌసింగ్ బిల్లులు కాలేదని, మురికి కాలువలు లేకపోవడం వల్ల చాలా మంది అనారోగ్యం పాలు అవుతున్నారని,కాలువల కోసం అనేక పర్యాయాలు గ్రామ సభలో పెట్టినా ఇంతవరకూ కనీసం స్పందన లేదని,మా గ్రామ దేవత మందిరానికి రహదారి కల్పించాలని, ఈ గ్రామ దేవతను దర్శించు కోవడానికి దూర ప్రాంతాలు నుండి అనేక మంది భక్తులు వస్తున్నారు. రహదారి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.వెంటనే తెలుగు దేశ పార్టీ ఇన్చార్జి పడాల భూదేవి గారు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరిత గతిని లో పూర్తి చేయాలని తెలిపారు.వారివద్ద వినతి పత్రాలను స్వీకరించి వాటిని సీతంపేట ఐటిడిఎ అధికారి వారికి సమర్పించి అతి తొందరలో సమస్యల పరిష్కార చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈమె వెంట జయలక్ష్మీ, లక్ష్మయ్య, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో బైరిపురం విద్యార్థులు ప్రతిభ



**మెరకముడిదాం. డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** మెరక మెరకము డిదాం మండల మేథమెటిక్స్ డిపార్ట్మెంట్ వారు శనివారం నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బైరిపురం విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో విజయం సాధించి నందుకు విద్యార్థులును, మెథమెటిక్స్ ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ యస్ ఆచార్యులు ఉరఫ్ రాంబాబు మాస్టారు అభినందనలు తెలియ జేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా మండల మెథమెటిక్స్ డిపార్ట్మెంట్కు మండల విద్యాశాఖాధి కారులు ఎం.చంద్ర శేఖర్, టి.ధర్మ శ్రీనులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



**నెల్లిమర్ల, డిసెంబరు 26, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండ వెలగాడ అగ్ని ప్రమాద బాధితులకు టిడిపి నాయకులు దంతు లూరి అజేయ్ బాబు ఆర్థిక సాయం అందజేశారు. శని వారం కొండవెలగాడ విశ్వబ్రాహ్మణ వీధిలో నిరుపేద కుటుంబానికిచెందిన దంతినాడ రాము, లక్ష్మి ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదం సంభవించి నిత్యవసర సరుకులు దగ్ధమైయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే కొండవెలగాడ టిడిపి యువ నాయకులు దంతులూరి అజయ్ బాబు నాయకులు మొయిద సత్యనారాయణ, బట్టు లక్ష్మణరావు సమక్షంలో బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు, రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నెల్లిమర్ల టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, చిన్న మాస్టర్, కోచ్ చల్లా రాము, రామచంద్ర రావు మాస్టర్, బి.వి. రమణ మాస్టర్, బూత్ కన్వీనర్ అట్టాడ లక్ష్మణ, రెడ్డి అప్పలస్వామి,టిడిపి ప్రధాన కార్యదర్శి గోరంటి ఈశ్వర రాజు, బోద అప్పలనాయుడు, అర్జి శ్రీను,పంపనా పాపయ్య, వార్డ్ మెంబెర్స్ బేరి అప్పలనరసయ్య, బట్టు శ్రీను,పులుకుర్తి శ్రీను, కెల్లా అమర్, లండ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిరంతర శ్రామికులు



**– టిడిపి జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్**

**ఆమదాలవలస, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు నిరంతర శ్రామికులని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు మొదలవలస రమేష్ అన్నారు. ఆమదాలవలస ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు అభినందించడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం చేశారు. పాత్రికేయాలంటే తనకు ఎంతో గౌరవం అన్నారు. తెల్లవారే మొదలు పడుకునే వరకు వార్త సేకరణలో శ్రామికుల పనిచేస్తున్నారని కొనియాడారు. సమాజంలో ఉన్న సమస్యలను ఎత్తిచూపి నిర్మాణాత్మకమైన వార్తలు ప్రచురించాలని సూచించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి టిడిపి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ సహకారంతో పాత్రికేయులకు ప్రెస్ క్లబ్ నిర్మాణం తో పాటు, ఇంటి స్థలాల మంజూరుకు తన వంతు సహకారం అందిస్తామని రమేష్ ఈ సందర్భంగా పాత్రికేయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్,టిడిపి నాయకులు సంపదరావు మురళిరావు,కూన ఆంజనేయులతో పాటుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు, కార్యదర్శి అన్నెపు మోహనరావు ఉపాధ్యక్షుడు తాంద్ర అప్పలనాయుడు, సంయుక్త కార్యదర్శి పేడాడ వాసుదేవరావు, గౌరవ అధ్యక్షులు గురుగుబెల్లి ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ కూన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి తల్లి ఆలయం వరకు సిసి రోడ్డు

**– పల్లె పండుగ 2.0 సి.సి రోడ్డు, సి.సి డ్రైన్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్**



**రణస్థలం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం కమ్మసిగడం ఎన్.ఆర్ రోడ్డు నుంచి శ్రీ మహాలక్ష్మి తల్లి ఆలయం వరకు సి.సి రోడ్డు, సి.సి డ్రైన్ శంకుస్థాపన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బద్రి రామారావు కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని



**సరుబుజ్జిలి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పెద్ద సవళాపురం గ్రామంలో బద్రి రామారావు కుటుంబాన్ని మాజీ స్పీకర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంటరీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం శనివారం పరామర్శించారు. వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు రామారావు మాత ృమూర్తి ఇటీవల మ ృతి చెందారు. ఆ కుటుంబాన్ని శనివారం తమ్మినేని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

# రెడ్డిక సున్నాపల్లి రామాలయంలో చోరీ



**సంతబొమ్మాలి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో కే. లింగుడు పంచాయతీ రెడ్డిక సున్నాపల్లి గ్రామంలోని రామాలయంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆలయ పూజారి దేవునికి భోగం పట్టి ఎప్పట్లాగే బయటకు వెళ్లారు. ఎప్పటినుంచో అక్కడే స్కూటీ పైన మంకీ క్యాప్ పెట్టుకుని మాటువేసి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి వెంటనే ఆలయంలోకి చొరబడి బంగారం ,వెండి నగలను మూటకట్టి స్కూటీ పైన వెళ్లిపోయారు. ఇది గమనించిన ఆలయ పూజారి కేకలు వేసిన ఆపకుండా వెళ్లిపోయారు. దీని విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని స్థానికులు అంటున్నారు. దీనిపై నౌపడ ఎస్సై నారాయణస్వామిని అడుగుగా చోరీపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని అన్నారు.

# మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సాహిద్దం

**– బైపల్లి పరమేశ్వరరావు**



**సంతబొమ్మాలి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో కారిపేట గ్రామంలో ఎంపియుపిఎస్ స్కూల్లో విద్యార్థులకు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ లో భాగంగా ప్రతి ఇంట స్వదేశీ– ఇంటింటా స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని, విద్యార్థుల చేత భారతీయ జనతా పార్టీ నాయుకులు ప్రతిజ్ఞ చేయించారు. యువత నాయకుడు బైపల్లి పరమేశ్వర రావు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దేపల్లి కామయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యువత నాయకుడు బైపల్లి పరమేశ్వరరావు మాట్లాడుతూ వీలున్నంత వరకు అందుబాటులో ఉన్న స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి "స్వదేశీ – స్వాభిమానం – స్వావలంబన" కి తోడ్పడాలని తెలియచేశారు. మండల అధ్యక్షులు కామయ్య మాట్లాడుతూ స్వయం సమృద్ధి భారత్ కి సహకరించి దేశాభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల బీజేపీ నాయకులు దేపల్లి నాగరాజు, దేపల్లి పాపారావు, దేపల్లి తాతయ్య, రట్టి వెంకటేష్ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు యెడ్డుమంతి కృష్ణారావు, ఉపాధ్యాయలు, విద్యార్థిలు పాల్గున్నారు.

# అంగన్వాడీలు మెరుగైన సేవలు అందించాలి



**మెలియాపుట్టి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్:** పాతపట్నంలో మెలియాపుట్టి, పాతపట్నం అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న 42 మంది మినీ అంగన్వాడీ కార్య కర్తలకు మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి నియామక పత్రాలను పాతపట్నం ఎమ్మెల్యే గోవిందరావు శనివారం అందజేశారు. ఎమ్మెల్యే ఎంజీఆర్...అంగన్వాడీ కార్యకర్తల సేవలను ప్రశంసిస్తూ, సాంకేతికతతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు , అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిటు అఖిల భారత మహా సభలకు తరలిరండి

**– ప్రజా సంఘాల నేత సిర్ల పిలుపు**




**కొత్తూరు, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లో ఈ నెల 31 నుండి జనవరి 4వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహా సభలు జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నేత సిర్ల ప్రసాదరావు పిలుపునిచ్చారు. కొత్తూరు మండలం మెట్టూరు సెంటర్ లో శనివారం జరిగిన ప్రజా సంఘాల సమావేశం లో ఆయన పాల్గొని ఈ విధంగా అన్నారు. ఈ నెల నాల్గవ తేదిన ఆర్ కె బీచ్ లో జరిగే బహిరంగ సభ లో కార్మికులు, ఉద్యోగులు,కర్షకులు, స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా వ్యతిరేక పాలక ప్రభుత్వాల కళ్లు తెరిపించాలని సిర్ల పిలుపు నిచ్చారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లకు మేలు చేసేందుకు, కార్మిక వర్గాల హక్కుల ను హరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిద్దపడుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక వర్గం నిర్మించడం లో సిఐటియు అగ్రభాగాన్న నిలిచిందని సిర్ల అన్నారు. దేశంలో వివిధ రంగాలలో కార్మికులను, సంఘాలు ఐక్యం చేసి బలమైన కార్మిక వర్గ పోరాటలను నిర్మించేందుకు డిశంబర్ 31 నుండి ఐదు రోజులు పాటు విశాఖపట్నం లో జరుగు సిటు మహా సభలు దోహద పడతాయని అన్నారు.ఈ సమావేశం లో వివిధ ప్రజా సంఘాల నేతలు నిమ్మక అప్పన్న , పల్ల కృష ,రాంబాబు,మడపాన రామినాయుడు, తెల్లన్న ,బాలరాజు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్లు వేయుటకు సహకరించాలి




**మెలియాపుట్టి, డిసెంబర్ 27, మేజర్ న్యూస్:** ఉద్దానం ఫేస్ 2 లో మెలియాపుట్టి, కోసమాల వసుంధర , చాపర గ్రామాలకు త్రాగునీరు సరఫరా కొరకు పైపులైన్లు వేస్తున్నామని ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కిషోర్ కోరారు.శనివారం మెలియాపుట్టి మెయిన్ రోడ్ లో ఉన్న షాపు యజమానులు అడ్డంగా ఉన్న సామాగ్రి తొలగించి పనులు త్వరగా పూర్తి చేయుటకు షాపు యజమానులు సహకరించాలన్నారు.ఆయనతోపాటు టిడిపి నాయకులు ఎరుసు శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ తనయుడు రేఖాన వాసు, ఇంజనీరింగ్ అధికారులు కళ్యాణ్ ,ముకుంద,దుక్క జోగారావు, గస్యా తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**అచ్యుతాపురం, డిసెంబరు 27 , మేజర్‌న్యూస్:** మండలంలో నునపర్తి కూడలిలో హెూండా బైక్ పై వెళ్తున్న హర్షిత్ కిరణ్ (21)కి ఐచర్ వ్యాన్ ఢీకొనడంతో సంఘటనా స్థలంలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కశింకోట మండలం బంగారయ్యపేట గ్రామానికి చెందిన హర్షిత్ కిరణ్ పరవాడ నుండి వస్తుండగా అచ్యుతాపురం నుండి పరవాడ వెళ్తున్న గుర్తు తెలియని ఐచర్ వ్యాన్ ఢీకొనడంతో మృతి చెందారన్నారు. మృతుని కుటుంబీకులు శు క్రవారం అచ్యుతాపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ వెంకట్రావు తెలిపారు. ప వద్ద జ ఏడుగు పోలీసు పరవా సమావే దళిబో తేజస్వి, చెట్టు విజయ సీతాతం శ్రీకాకు బోటును కాగోఫిస్ ఢీఐని మతకారుడి రలంతు

## స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పుస్తకాలు పంపిణీ




**అచ్చుతాపురం, డిసెంబరు 27 , మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్యుతాపురం పదో తరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు అమ్మానాన్న సేవా కార్యక్రమాలకు భాగంగా చోడపల్లి గ్రామానికి చెందిన కర్రీ నాగేశ్వరావు , పప్పల లీలావతి, పెంకే చంటిబాబు ఆర్థిక సహాయంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన పదివేల రూపాయలు విలువచేసే10వ తరగతి మెటీరియల్ ను ప్రతి విద్యార్థికి బహుకరించారు. ఈ సందర్భంగా దాత కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో నిజమైన మంచి మార్పు వస్తుందని పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. మరొక దాత పప్పల లీలావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమాజ పురోగతికి నిలయాలని అన్నారు. మరొక దాత పెంకే చంటిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన అనేకమంది అత్యున్నత స్థాయిలో వివిధ హెూదాలలో కొనసాగుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ఎం పద్మావతి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీమతి సూర్యలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, వడిసెల అర్జును రావు, నీలం అప్పలనాయుడు, కర్రి అప్పారావు, గెద్దాడ అప్పలరాజు, దాసరి నానాజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్..

**- భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ సర్జరీ మారథాన్‌కు ఆతిథ్యం**

**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** భారతదేశపు తొలి స్వదేశీ శస్త్రచికిత్స రోబోటిక్ వ్యవస్థ ఎస్ఎస్ఐఐ మంత్రా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇన్‌క్ 100 రోబోటిక్ టెలీ-సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ మైలురాయి సాంకేతికత ఆధారిత ఆరోగ్య సేవల అభివృద్ధిలో ఒక కీలక అడుగుగా నిలిచింది. స్వదేశీ నవోద్యమాల ద్వారా అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాలను దూర ప్రాంతాలకు కూడా విశ్వసనీయంగా అందించవచ్చని నిరూపిస్తోంది. ఈ సందరరేగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్ను నిర్వహించింది. ఇందులో ఒకే రోజులో 20కు పైగా టెలీ-ఎనేబుల్డ్ రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఎస్ఎస్ఐఐ మంత్రా ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన వాస్తవిక క్లినికల్ ధృవీకరణగా నిలిచింది. వివిధ శస్త్రచికిత్స విభాగాల్లో దాని కచ్చితత్వం, భద్రత విస్తరణ సామర్థ్యాన్ని (స్కేలబిలిటీ) ప్రదర్శించింది.

# అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ గ్రౌండ్ లో జరిగే హిందూ సమ్మేళనం జయప్రదం చేయండి

: హిందూ సంఘాలు



**అచ్చుతాపురం, డీసంబర్ 27, మేజర్‌న్యూస్:** హిందూ బంధువులందరికీ నమస్కారం. 28 12 2025 ఆదివారం అనగా రేపు మధ్యాహ్నం రెండు గంటలకు అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ గ్రౌండ్స్ నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుచున్నాము మన ధర్మం సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ఒక మహత్తర ప్రయత్నం. వేలాది సంవత్సరాలుగా కొనసాగుతున్న హిందూ ధర్మం ఐక్యతలోని మన శక్తిని చాటుకుందాం ఈ సమ్మేళనం ద్వారా మన విలువలు ఆచారాలు భక్తి భావం భవిష్యత్ తరాలకు తెలియజేయడం మన బాధ్యత కులం ప్రాంతం భాష రాజకీయ పార్టీలు బేధాలు మరచి ప్రతి హిందువు ఒకటిగా నిలవాల్సిన సమయం ఇది ధర్మరక్షణ ధ్యేయంగా సమాజ హితమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి కావున హిందూ సోదర సోదరీమణులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలీ ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు వెదురువాడ అయ్యప్ప స్వామి గుడి వద్ద నుండి శోభాయాత్రగా బయలుదేరి పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభ వద్దకు చేరుకుంటుంది కావున ప్రతి ఒక హిందువు తమ కుటుంబ సమేతంగా వచ్చి ఈ హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

## ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధికీ పూర్వ ప్రాథమిక విద్య

**– సిడిపిఓ పి. లలిత కుమారి**




**దేవరాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధి కొరకు పూర్వ ప్రాథమిక విద్య (ఈసీసీఈ) పునాది వేయడం జరుగుతుందని సిడిపిఓపి లలిత కుమారి అన్నారు. శనివారం మండలంలోని ముసిడిపల్లి, చిననందిపల్లి, బొడ్డపాడు గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో సమావేశం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ నెలలో ప్రతి నాలుగవ శనివారం అంగన్వాడి కేంద్రాల్లో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం పిల్లల శారీరక మానసిక సాంఘిక, ఉద్వేగ అభివృద్ధికి సంబంధించి ప్రతిరోజు డిపార్ట్మెంట్ వీడియో ద్వారా పంపించే మెసేజ్ ను అంగన్వాడీ కార్యకర్తల ద్వారా పిల్లలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. పిల్లలతో పాటు వారి తల్లిని కూడా సమావేశపరిచి ప్రతిరోజు పిల్లలకీ కార్యకర్తలు చెబుతున్న యాక్టివిటీస్ ను పిల్లలతో చేయించి తల్లులు ముందు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. తల్లులు కూడా అంగన్వాడీ కేంద్రాల్లో ఏం జరుగుతుంది, ఈ కార్యక్రమాల వల్ల పిల్లల్లో ఏ రకాల అభివృద్ధి చెందుతుందో తెలుసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రానికి సరఫరా చేసే ప్రీస్కూల్ మెటీరియల్, డ్రాయింగ్ పుస్తకాలు, పెయింటింగ్ చేయడానికి వాడే బ్రష్లు, క్రేయాన్సులు అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు ఎలా వాడుతున్నారో తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు ఎం రాములమ్మ, బి. ఆదిలక్ష్మి, అంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి, ఎర్నమ్మ ఆయాలు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదానికై టుకె రన్

: సిఐటియు : ప్రారంభించిన ఎస్సై వెంకట్రావు



**అచ్చుతాపురం, డీసంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు అచ్చుతాపురంలో టు కె రన్ నిర్వహించారు 100 మంది పాల్గొన్నారు. టూకే రన్ స్థానిక ఎస్సై ఏమ్ వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాల్లో గెలుపొందిన యువతి యువకులకు బహుమతులు డాక్టర్ అడిగర్ల సుధీర్ , డాక్టర్ ధర్మిరెడ్డి వెంకట్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు మాట్లాడుతూ అఖిలభారత మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో మొదటిసారి జరుగుతున్నాయని ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తారని మహాసభలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం పోరాటంతో పాటు ప్రజల్లో చైతన్యాన్ని పెంచడానికి ఈ టూకే రన్ నిర్వహిస్తున్నామని ప్రజలు శారీరక మానసిక ఆరోగ్యంగా ఉండాలని అందుకు వ్యాయామం ఎంతో అవసరమని మంచి ఆహారం వ్యాయామంతో జీవితాంతం ఆరోగ్యంగా ఉండవచ్చని సిఐటియు పోరాటాలు ఒక్కటే కాదు ప్రజల్ని చైతన్యం చేసే బాధ్యత కూడా ఉందని అందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సర్పంచ్ కూండ్రపు విమల వెంకు నాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు వ్యాయామం చేయాలని సిఐటియు ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమానికి అచ్చుతాపురం ఎంపీటీసీ ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి ,ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల చైర్మన్ డి ప్రసాద్, నిర్వాహకులు ఆర్ అరుణ్ జె అప్పలరాజు, కె వంశీ, కడారి ఉమా శంకర్ సిహెచ్ మోహన్ రావు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము ,మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు, జె వి వి నాయకులు వెంకట అప్పారావు, రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు, కే రామ సదాశివరావు, కోచ్లు ఎం తులసిరావు, కే వెంకట్ ,రమణ ,శివాజీ, ఆర్ లక్ష్మి, ప్రశాంతి ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవాలి

: ఏఈ శ్రీనివాసరావు




**రావికమతం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** సౌర విద్యుత్తు ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవాలని మండల ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు కోరారు. మరుపాక గ్రామంలో శనివారం పీఎం సూర్యగర్ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఏఈ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తికి భారీగా సబ్సిడీలు ఇస్తుందని తెలిపారు పక్కా ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవడం ద్వారా ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్ ఇంటి అవసరాలకు సరిపోతుందన్నారు. పొదుపుగా వాడుకున్న ఎడల మిగిలిన సౌర విద్యుత్తును తమ శాఖ కొనుగోలు చేస్తుందని చెప్పారు ఈ పథకం అమర్చికొనుటకు అయ్యే ఖర్చులో. సబ్సిడీ పోను మిగిలిన సొమ్ము బ్యాంకులు నామమాత్రపు వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నాయని వివరించారు. ఆసక్తి ఉన్న ఇంటి యజమానులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి



అరకులోయ,డిసెంబర్ 27, మేజర్ న్యూస్: అరకులోయ మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో గిరిజన వివాహిత మరణించింది. అనంతగిరి మండలం, వాలాసి పంచాయతీ గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న కొండలరావు రెండో భార్య రత్నాలమ్మ అనుమానాస్పదంగా శనివారం మ ృతి చెందింది. అరకులోయ మండల కేంద్రంలోని సి కాలనీలో నివాసముంటున్న గ్రామ రెవెన్యూ అధికారి రెండో భార్య మరణ సంఘటనపై మ ృతురాలి కుమారుడు బాలక ృష్ణ? పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పదంగా మరణించిన రత్నాలమ్మ శరీర భాగాలపై గాయాలు ఉండడంతో తల్లి మ ృతి పై కుమారుడు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావు విలేకరులకు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## ఈదలవలస మోడల్ స్కూల్లో స్పెల్ బి పోటీలు



**నరసన్నపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాలలో మండల స్థాయి స్పెల్ బి పోటీలు శనివారం నిర్వహించారు. ఎంఈఓ2 ఎస్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఏడుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు కే మాధవ గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లలవలస, బి జస్వంత్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల పోలాకి, బి. వర్ధన్ కార్తీక్, వై.షర్మిల, ఎం పూజిత, జి. యశస్వి, ఎస్ మధు బాబు ఏపీ మోడల్ స్కూల్ ఈదులవలస, వీరిని ఎంఈఓ ఉపాధ్యాయులు అభినందించారు. ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గీతాంజలి పాల్గొన్నారు.

## తిరుపతికి సైకిల్‌పై దివ్యాంగుడు సాహస యాత్ర



**కోటబొమ్మాళి, డిసెంబరు 27, మేజర్‌న్యూస్:** ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు సుమారు 900 కిలోమీటర్ల దూరం ఒక దివ్యాంగుడు తన త్రిచక్ర వాహనంపై సాహస యాత్ర నిర్వహిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన నెయ్యల ప్రసాద్ 28 అనే దివ్యాంగుడు తన రెండు కాళ్లు పనిచేయకపోయినా తన మూడు చక్రాల సైకిల్ పై ఈనెల 20 తేదీన తిరుపతికి బయలుదేరాడు. తన ఈ సాహస యాత్ర శనివారం నాటికి కోటబొమ్మాళి చేరుకుంది. మధ్యాహ్నం కొంత సమయం సేద తీరేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణకు చేరారు. అయితే విషయం గమనించిన మండల పరిషత్ సిబ్బంది ఇన్చార్జ్ ఎంపీడీవో కిల్లారి నారాయణరావు నేతృత్వంలో కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రసాదం ప్రోత్సహించారు. తను చేపడుతున్న ఈ సాహస యాత్ర దిగ్విజయంగా సాగి క్షేమంగా ఇంటికి చేరాలని వారు ఆశీర్వదించారు.

## సిపిఐ శతజయంతి వేడుకలు..



**నరసన్నపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నరసన్నపేట మండల కేంద్రంలో సిపిఐ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు నెయ్యల నారాయణరావు ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, సీనియర్ నాయకులు నెయ్యల నారాయణరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పాటై వందేళ్లు అవుతుందని, ఈ వందేళ్లలో సిపిఐ ప్రజల పక్షాన నిరంతరం పోరాటాన్ని సాగించిందని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడుతూ ప్రజలతో మమేకమైందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్థానంలో బడుగు, బలహీన, గిరిజనులకు అండగా నిలబడుతూ వారికోసం అనేకమైన పోరాటాలను చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జనవరి 18 వ తేదీన ఖమ్మంలో జరిగే పార్టీ శతజయంతి ఉత్సవాల వేడుకలకు పార్టీ శ్రేణులు తరలిరావాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నరసన్నపేట మండల కార్యదర్శి ఆర్. అరవింద్, పార్టీ నాయకులు నెయ్యల మధు, లవ కుమార్,భాస్కరరావు, మన్మధ, కర్ణ వీరుడు, వసంత్, రాము, లక్ష్మి, అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారుపలాస ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలి.దివ్యాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్.పలాస, డిసెంబర్ 27, మేజర్ న్యూస్.పలాస ను జిల్లా కేంద్రం గా వెంటనే ప్రకటించాలని దివ్యాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి భాస్కర్ కోరారు.సంఘ నాయకులతో కలిసి ఇచ్ఛాపురం పర్యటన లో భాగంగా ఆయన పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా)ను శనివారం కలిశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం తరఫున పలాస జిల్లా ఏర్పాటుకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పలాస జిల్లా ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో నివసిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని న్యాయం, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు.అదే విధంగా పలాస జిల్లా సాధన ఉద్యమంలో ప్రతి వర్గం,ప్రతి సంఘం భాగస్వామ్యంతో కలిసి ముందుకు సాగుతామని దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున పలాస జిల్లా సాధన కమిటీకి హామీ ఇస్తున్నట్లు భాస్కర్ స్పష్టం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి



**పోలాకి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం,మబగాం స్వగృహంలో పోలాకి మండలం, తలసముద్రం గ్రామం ప్రగడ చంద్రుడు అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులకోసం 25000/- (ఇరవై ఐదువేల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజూరు చేసిన చెక్కును అందించిన ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని బగ్గ రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన మరియు మాజీ సర్పంచ్లు ప్రగడ సూరిబాబు, భావన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగ్రుజోల మెగా క్రికెట్ టోర్నీలో విజేతలు



**కొత్తూరు, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు ఆర్థిక సహాయం తో ఒంగ్రుజోల లో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ లో మూడవ రోజున పది టీంలు పోటీలో తలపడ్డాయి.మన్యం జిల్లా సీతంపేట మండలం గాడిదపాయి , కొత్తూరు మండలం గదవపేట టీంలు తలపడగా గదవపేట టీం విజయం సాధించింది.కొత్తూరు డాక్టర్స్ టీం పైన హిరమండలం మర్రిగూడ గెలుపొందింది. అదేవిధంగా సీతంపేట డిగ్రీ కళాశాల టీం పై పారాపురం టీం విజేత గా నిలిచింది. మన్యం జిల్లా సీతంపేట మండలం దోనుబాయ్ టీం పై ఒడిశా హద్దుబంగి టీం విజయం సాధించింది. మన్యం జిల్లా భామిని మండలం బొమ్మిక జట్టుపై హిరమండలం మండలం శుభలయ జట్టు విజేతగా నిలిచింది. ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత బామిడి రాజు మాతృమూర్తి స్వర్గీయ సుశీల జ్ఞాపకార్థం ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ లో జిల్లా వ్యాప్తంగా 92 క్రికెట్ జట్లు పోటీలో తలపడుతున్నాయి. మొదటి రోజున 6, రెండో రోజున ఎనిమిది టీమ్ లు తలపడ్డాయి. ఆదివారం నుండి ప్రతీ రోజు పన్నెండు టీంలుపోటీలో తలపడనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## పొట్నూరు స్వామి బాబు జయంతి వేడుకలు..



**నరసన్నపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్వర్గీయ పొట్నూరు.స్వామి బాబు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నరసన్నపేట ప్రముఖులు. స్వాతంత్ర సమరయోధులు పొట్నూరు స్వామి బాబు 142వ జయంతిని పురస్కరించుకొని స్వామిబాబు, వజ్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. స్వామి బాబు స్వాతంత్ర సమరయోధులుగా, సేవా తత్పరుడుగా అందించిన సేవలను పలురువక్తలు అభినందించారు. నరసన్నపేట పట్టణంలో పేదలకు సేవలు అందించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలో నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరళ్ళ శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు , చింతు రామారావు, వార్డు మెంబర్లు కే సిహెచ్ బి గుప్త , నేతింటి సింహాచలం , బంకుపల్లి లోకనాథ్ శర్మ, మండల విప్ వైశ్యరాజు కేశవరాజు , తంగుడు జోగారావు , డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ జ్యోతి ఫెడ్రిక్ , ఏ్రాజు సూరిబాబు , సదాశివుని కృష్ణ , పొట్నూరు నీలం, ముద్దాడ సిమ్మయ్య, మెండ.నరసింహులు , ఎస్వి సిటీ చైర్మన్ కోరాడ రవీంద్రనాథ్ , కోరాడ సంధ్యా, మరియు గాంజు సిబ్బంది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయరూ

**కోటబొమ్మాళి, డిసెంబరు 27, మేజర్‌న్యూస్:** మండలం కురుదు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు. ఈ మేరకు దంత రోడ్డులోని కొత్తూరు జంక్షన్ నుంచి గ్రామం వరకు సుమారు 500 మీటర్లుల రోడ్డుకు ఇరువైపుల దట్టమైన పొదలు, చెట్లు ఉండటం వల్ల రాత్రి భాగంలో గ్రామానికి వచ్చే టప్పుడు విషసర్పాలు, జంతువుల భయం ఎక్కువగా ఉందని, మరీ ముఖ్యంగా మహిళలు గ్రామానికి చేరడం కష్టతరమవుతుందని వారు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి విద్యుల్ లైట్లు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఒక రోజు ముందుగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**అచ్చుతాపురం, డీసంబర్ 27, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజవర్గం.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 01 2026 న పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ సామాజిక భద్రతా భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగా ఈ నెల డిసెంబర్ 31 బుధవారం రోజు నే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు అన్నారు... ఈ మేరకు ఈ నెల 31 బుధవారం ఉదయం 6 గంటల నుంచే ఎలమంచిలి నియోజకవర్గంలో అన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్థార అన్నారు.

## ఒకే కాన్పులో రెండు పెయ్యాలు జననం



**దేవరాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలం తెనుగుపూడి వారు రొంగలిపేటకు చెందిన సింగంపల్లి బంగారయ్య అనే రైతుకి చెందిన ఆవుకి రెండు ఆవు పెయ్యిలు శుక్రవారం జన్మించాయి. తల్లితో పాటు రెండు పెయ్యిలు ఆరోగ్యంగా ఉన్నాయని రైతు తెలిపారు. ఒకే కాన్పులో రెండు పెయ్యిలు జన్మించడం పట్ల రైతు ఆనందం వ్యక్తం చేశారు. ఇటువంటి కాన్పుపై పశువైద్యాధికారిణి కె. మంజుష రాణి విలేకరులకు వివరించారు. కృత్రిమ గర్భదారణ (హార్టిఫిషియల్ ఇన్సిమినేషన్) సమయంలో ఒక అండాశయాన్ని, ఒక వీర్యం కలవడం ద్వారా ఒక పెయ్యి జన్మించడం సహజంగా జరుగుతుంది. ఒకేసారి రెండు అండాశయాలు విడదలై, రెండు వీర్యాలతో కలవడం వల్ల రెండు పెయ్యిలు జన్మించే అవకాశం అరు ఏగా జరుగుతుందన్నారు. ఇటువంటి కాన్పులు వందలో 7 శాతం వరకు సంభవిస్తుంటాయని ఉంటాయన్నారు.

## బిజెపి పార్టీలోకి చేరిన బొద్ధపు ఫ్యామిలీ



**మునగపాక, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలం లో ఒంపోలు గ్రామంలో శనివారం బొద్ధపు ఫ్యామిలీకి సంబంధించిన వారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డెడ నాగేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు ఆధ్వర్యంలో బోద్ధపు హరినాథ్ వాళ్ళ ఫ్యామిలీ మరియు సుమారు 20 ఫ్యామిలీలు బిజెపి తీర్థం తీసుకున్నారు. బొద్ధపు హరినాథ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ బలోపేతం కావడానికి కృషి చేస్తానని మరియు రాబోయే రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయ కేతనం ఎగురవేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కరరావు, సూరిశెట్టి రామకృష,దొడ్డి సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి భార్గవాచార్యులు, సూరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి

### - తహసిల్దార్ పి సత్యనారాయణ



**మునగపాక, డిసెంబర్ 28 , మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మండల లెవెల్ లీగల్ కమిటీ ద్వారా మూడు కేసులు పరిష్కారం అయ్యాయని మండల తహసిల్దార్ పి సత్యనారాయణ తెలిపారు, ఎంపీడీవో ఎం ఉషారాణి,ఎస్ ఐ పి ప్రసాద్ రావు, మండల తహసిల్దార్ పి సత్యనారాయణ లు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, పంతాలకు, ప్రెస్టేజ్ లకు పోయి, బంధుత్వాలను వదులుకోకూడదని తెలిపారు, కష్టంలోనూ, శుభకార్యములోనూ, కలిసిమెలిసి మీరందరూ ఉండాలని వచ్చిన కక్షిదారులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మూడు కేసులను పరిష్కరించారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి భరత్, ఏ ఎస్ ఐ లు డి. కామేశ్వరరావు,కే. నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్, సంబంధించిన విఆర్వోలు, సర్వేర్లు పాల్గొన్నారు.

## ఓన్ సోర్స్ రెవెన్యూ ట్రైనింగ్ క్లాసులు



**మునగపాక, డిసెంబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో ఓన్ సోర్స్ రెవెన్యూ శిక్షణ తరగతుల్లో భాగంగా మండల అభివృద్ధి అధికారిని ఎం ఉషారాణి పాల్గొని మాట్లాడారు, మండలంలో గల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, తో ఎంపీడీవో ఏం ఉషారాణి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బంజరు భూములు, గ్రామ కంఠంలో ఉన్న భూములు, సర్వే చేయించి సర్వే రాళ్లు పాటించి, భూములను పంచాయతీ ఆధీనంలో ఉంచాలని, అలాగే గ్రామంలో ఉన్న పంచాయతీకి సంబంధించిన స్థలాలలో ఉన్న కొబ్బరి చెట్లు, పనికి వచ్చిన పండ్ల చెట్లను, వేలంపాట నిర్వహించి పంచాయతీ ఆదాయం చేకూర్చాలని, పంచాయితీకు వనరులు చేకూర్చే విధంగా ఉద్యోగస్తులు పనిచేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, ఏవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఎన్ రమేష్, రమణ, వి అరనాథ్, టి ఈశ్వరరావు, వీఆర్వోలు కే రమేష్, పి సురేష్, సిహెచ్ జయకృష్ణ, ఎం కన్నారావు, సర్వేయర్లు వెంకటేష్, శాంతి, ఇసాక్,సత్య,సాయి,పవన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కార వేదికగా ఎం.ఎల్.సీ.సీ

### - తహశీల్దార్ ఆనందరావు



**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** రెవెన్యూశాఖకు సంబందించిన భూ వివాదాలు, సరిహద్దుల గొడవలు, అన్నదమ్ముల పంపకాల పొరపాట్లు తదితర భూ వివాదాల పరిష్కార వేదికగా ఎం.ఎల్.సీ.సీ.( మండల లెవిల్ కో-ఆర్డనేషన్ కమిటీ) కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తహశీల్దార్ జి.ఆనందరావు అన్నారు. తన కార్యాలయంలో పోలీస్, మండల అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఎం.ఎల్.సీ.సీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మపాల, కోడూరు, పిసినికాడ గ్రామాలకు సంబందించిన వివాదాలను అర్జీదారులు, కక్షిదారులు వెరసి ఇరుపార్టీల సమక్షంలో చర్చించారు. అనంతరం వచ్చేవారానికి తుమ్మపాల, పిసినికాడ వివాదాలను, జనవరి 9 కి కోడూరు వివాదాన్ని వాయిదా వేశారు. పోలీసులు, ఎంపీడీఓ, రెవెన్యూ సమక్షంలో చర్చిచడం వలన చాలా వరకు వివాదాలకు పరిష్కారం దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు.

## బోటిని డీ కున్న కార్గో షిప్ మత్స్యకారుడు గల్లంతు



**అచ్యుతాపురం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యు తాపురం మండలం పూడిమడక తీరానికి 40 మైళ్ల దూరంలో మత్స్యకారుల బోటు కార్గో షిప్ ఢీకొనడంతో సముద్రంలో పడి ఓ మత్స్యకా రుడు గల్లంతయ్యాడు. పూడిమడక మెరైన్ పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. రాంబిల్లి మం డలం కొత్తపట్నం గ్రామానికి చెందిన మత్స్యకా రుడు కొమరాణి నీలకరి పూడిమడకకు చెందిన వాసుపల్లి సత్తయ్య, వాసుపల్లి గున్నయ్య, వా సుపల్లి బంగార్రాజు, అర్జీల పరదేశి, బచ్చల గణే తో కలిసి మంగళవారం పూడిమడక నుంచి బోటులో చేపలవేటకు బయలుదేరారు. బోటు 40 మైళ్ల దూరం వెళ్లగా ఓ కార్గో షిప్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కొమరాణి నీలకరి సముద్రంలో పడి గల్లంతయ్యాడని బోటులో ఉన్న మత్స్యకా రులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేశారు. సముద్రంలో గల్లం తైన మత్స్యకారుడి కోసం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి నేవీ బోట్ చార్లీ-451 గాలిం పు చేపట్టిందని మెరైన్ పోలీసులు తెలిపారు.

డిజిపి అవార్డుకు ఎంపికైన ఏఎస్ఐ అప్పారావు కు అభినందనలు



రావికమతం డిసెంబర్ 27 మేజర్ న్యూస్: డైరెక్టర్ జనరల్ పోలీస్ ఇచ్చే అవార్డుకు ఎంపికైన కొత్తకోట ఏఎస్ఐ అప్పారావుకు కొత్తకోట సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది శనివారం అభినందనలు తెలిపారు. మంగళవారం డిజిపి కార్యాలయము అనకాపల్లి జిల్లాలో నేర పరిశోధన, ఫ్రెండ్లీ పోలీసింగ్, లో 2025 సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన 14 మందికి అవార్డులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిలో కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న బి. అప్పారావు కు కాంశ్య పతానికి ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక అయి కొత్తకోట సర్కిల్ కు పేరు తెచ్చిన ఏఎస్ఐ అప్పారావును సిబ్బంది ఘనంగా అభినందించారు. విజయవాడలో నిర్వహించనున్న అవార్డుల ప్రధాన ఉత్సవంలో డిజిపి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. . విధి నిర్వహణలో అంకితభావం, సమర్థత, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ ఉద్యోగులకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం కమాండేషన్ డిస్క్ అవార్డులను ఏటా ఎంపిక చేస్తుంటారు. ఈ అవార్డుకు ఎంపికైన అప్పారావు స్వస్థలం సబ్బవరం మండలం బోధి వలస. 1989 లో ఏ ఆర్ కానిస్టేబుల్ గా మొట్టమొదటిగా ఉద్యోగం పొందారు. 2005లో లా అండ్ ఆర్డర్ విభాగంలోకి ప్రవేశించారు.. 2010లో హెడ్ కానిస్టేబుల్ 2014లో ఏఎస్ఐ గా ప్రమోషన్ సాధించారు. 2024 లో జిల్లా ఉత్తమ ఉద్యోగ అవార్డు సాధించి అప్పటి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం కూడా అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డు ఎంపికైన అప్పారావును సిబ్బంది సూర్తిగా తీసుకోవాలని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు..

## పొట్నూరుస్వామిబాబు ఆశయాల సాధనకు కళింగవైశ్యులు కృషి చేయాలి

**– బిసి కళింగవైశ్య రాష్ట్ర అధ్యక్షులు అంధవరపు సూరిబాబు**



**శ్రీకాకుళం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** పొట్నూరు.స్వామిబాబు ఆశయాల సాధనకు కళింగవైశ్యులు కృషి చేయాలని, అంధవరపు. సూరిబాబు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, దాత, కవి, పండితపోషకుడు, కళింగవైశ్య కులప్రముఖులు కీ.శే.పొట్నూరు స్వామిబాబు జయంతి సందర్భంగా కిమ్స్ రోడ్ లోని, ఆయన విగ్రహానికి వైఎస్ఆర్.సిపి బి.సి కళింగవైశ్య రాష్ట్ర అధ్యక్షులు అంధవరపు సూరిబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్నూరు స్వామిబాబు చిన్ననాటి నుండే అచంచలమైన దేశభక్తితో 1906లో వందేమాతరం ఉద్యమంలో సకుటుంబంగా పాల్గొన్నారని, అనంతరం స్వరాజ్యోద్యమం, ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండియా ఉద్యమాలలో క్రియాశీల పాత్ర పోషించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1941-42 ఉమ్మడి విశాఖ జిల్లా బోర్డు అధ్యక్షుడిగా ఖాదీ ఉద్యమ వాప్తికి ఎనలేని కృషి చేసారన్నారు. సంఘ సంస్కర్తగా స్త్రీ విద్యను, ఆదర్శ వితంతు వివాహాలను ప్రోత్సహించారన్నారు. దళితులకు గ్రామ సముదాయ నిర్మాణం వంటి సమాజహిత కార్యక్రమాలను చేపట్టారని, దాతగా కవులకు ఇల్లు, శిశు సదనాలు, ఆశ్రమాలు, ఆసుపత్రుల నిర్మాణాలను గావించారని ఆయన పేర్కొన్నారు. అత్యున్నత పదవి లభించినప్పటికీ నిస్వార్థంగా దానిని త్యాగం చేసిన ఉన్నత స్వభావి స్వామిబాబు అని ఆయన కీర్తించారు. ఆదర్శనీయుడైన స్వామిబాబు ఆశయాలను సాధించడంలో ఆయన వారసులైన కళింగవైశ్య సమాజం ఇతోధికంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మహాత్మాగాంధీ శ్రీకాకుళంలో పర్యటించినప్పుడు ఆయనతోపాటు పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులలో పొట్నూరు స్వామిబాబు కూడా ఒకరని గుర్తుచేశారు. కార్యమ్రములో శర్వాణి విద్యాలయ కరస్పాండెంట్ అంధవరపు. ఆంజనేయులు, కోరాడ రమేష్, పొట్నూరు తులసీరామ్, శిల్లా మణి, సూరు. చంద్రశేఖర్, సూరు. రామారావు, భాస్కరరావు, వైశ్యరాజు రాజు తదితర కళింగవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## పి.యం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా శ్రీకాకుళం సేవలు వెలకట్టలేనివి

**– శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు వెలకట్టనివని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. స్థానిక పిఎన్ కోలనీ తన్మయి కళ్యాణమండపంలో, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 63 వసంతాల వేడుకను, శ్రీకాకుళం జిల్లా, పి.యమ్.పి. అధ్యక్షులు వండాన శిమ్మన్న బృందంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగముగా ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనసభ్యులు గొండు.శంకర్ జ్యోతిప్రజల్వన చేసి మాట్లాడుతూ అసోసియేషన్ 63 వసంతాలు పూర్తి చేసుకోవటం గొప్పవిషయమని, వారి ఆలోచనా తీరు అందరినీ ఆలోచింపజేస్తుందన్నారు. ఈ రోజు కార్యక్రమంలో భాగముగా ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవయవదానంపై, కాన్సర్ పై అవగాహన కల్పించటం స్ఫూర్తిదాయకమన్నారు. పి.యం.పి. అసోసియేషన్ తో విడదీయరాని అనుబంధ ముందని, భవిష్యత్ కార్యాచరణలో మా వంతు పూర్తి సహాయం, సహకారాలందిస్తామన్నారు. అలాగే పి.యం.పి. అసోసియేషన్ కు సుస్థిర భవనం నిమిత్తం రాష్ట్ర అధినేతకు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడులతో ప్రస్తావిస్తానని, అసోసియేషన్ చిన్న చిన్న సమస్యలను, అసంబ్లీతోపాటుగా, ప్రత్యేకంగా రాష్ట్ర అధినేతకు చేరవేసి సత్వర పరిస్కారమయ్యే విధంగా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.యమ్.పి. ప్రధాన కార్యదర్శి నక్క.లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎ.ఆదినారాయణ, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీ సిహెచ్.రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు, డా.కే.భరద్వాజ్, డా.ఎమ్.వెంకటరమణ, డా.ప్రదీప్ వెంట్రపతి, కె.జనార్ధనరావు, డా. వాసు, టీడీపీ మహిళా సభ్యురాలు కవ్వాది సుశీల, ఇతర టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## అరసవల్లి రథసప్తమికి వైభవంగా ఏర్పాట్లు

**– జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు – వారం రోజుల పాటు ఉత్సవాలు.. – హెలికాప్టర్ పర్యటనలుఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, డిసెంబరు 27, మేజర్‌న్యూస్:** అరసవల్లి క్షేత్రంలో జనవరిలో జరగనున్న రథసప్తమి వేడుకలను జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రథసప్తమి ఏర్పాట్లపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ఏడాది వేడుకలను ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యాలను క్షేత్రానికి మరింత చేరువలోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రికార్డు స్థాయిలో 200 పబ్లిక్ టాయిలెట్లు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా టెంట్లు, బెడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అందరికీ స్వామివారి ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు, పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. నగరమంతా విద్యుత్ కాంతులతో వెలిగిపోవాలని, ప్రభుత్వ భవనాలతో పాటు ప్రజలు తమ ఇళ్లను కూడా అలంకరించుకోవాలని కోరారు.ఈసారి రథసప్తమి వేడుకల్లో ఏడు రోజుల పాటు హెలికాప్టర్ పర్యటనలు అందుబాటులో ఉంటాయని ఎమ్మెల్యే వెల్లడించారు. జిల్లా కళాకారులకే సాంస్కృతిక కార్యక్రమాల్లో తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. నగరంలోని వివిధ మైదానాల్లో క్రీడా పోటీలు, ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని, జిల్లా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ బంగ్లా నుంచి పీజీ పేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి సన్నద్ధమవుతున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ మాట్లాడుతూ.. జనవరి 25న రథసప్తమి సందర్భంగా వారం రోజుల కార్యక్రమాలను వివరించారు. జనవరి 19 & 20: అలివేటి మండపంలో స్వామివారికి అభిషేకాలు, జనవరి 21: స్వర్ణ అలంకరణ సేవ, జనవరి 22: ఉత్సవమూర్తికి లక్ష పుష్పార్చన, జనవరి 23: సామూహిక సూర్యనమస్కారాలు, జనవరి 24: మహాసౌరభం, పూర్ణాలంకరణ, ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ, జనవరి 25: వేకువజామునే సుప్రభాత సేవ, రథసప్తమి ప్రధాన వేడుకలు నిర్వహిస్తామన్నారు.సలహాలు.. సూచనల వెల్లువ :రథసప్తమి ఏర్పాట్లపై జరిగిన ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు విలువైన సూచనలు చేశారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ పి.జగన్ మోహన్ రావు మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం వీల్ చైర్లు, మజ్జిగ పంపిణీ చేపడతామని, వయోవృద్ధులను పార్కింగ్ స్థలం నుండి ఆలయం వరకు చేరవేసేందుకు ప్రత్యేక వాహన సదుపాయం కల్పిస్తే బాగుంటుందని ప్రతిపాదించారు. సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు అల్లాడ ప్రసాద రావు మాట్లాడుతూ.. సేవలో పాల్గొనే వాలంటీర్ల వివరాలతో కూడిన డేటాను సిద్ధం చేయాలని, వారికి నిర్దిష్ట బాధ్యతలు కేటాయించాలని సూచించారు. విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు వేడుకల సందర్భంగా వేద పఠనం నిర్వహించాలని, స్వామివారి వైభవాన్ని చాటేలా జిల్లా అంతటా 'సూర్య రథం' తిప్పాలని కోరారు. లైన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ సింధూర మెడికల్ క్యాంపుల ఏర్పాటు గురించి వివరించగా, జిల్లాలోని ఆలయాల చరిత్రను ప్రచారం చేయాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి ఎ.రమణమూర్తి సూచించారు. టికెట్ల జారీలో క్యూఆర్ కోడ్ విధానం ఉండాలని, సామాన్య భక్తులకు దర్శన సమయం పెంచాలని పలువురు కోరారు. కళాకారుల సంఘం తరపున రామారావు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా కళాకారులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శోభారాణి, విశ్రాంత డి.ఆర్.ఓ ఎం.వెంకటేశ్వరరావు, ఆలయ ఈఓ ప్రసాదరావు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ సింధూర, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎ.రమణమూర్తి, అల్లాడ ప్రసాదరావు, రామారావు, పెద్ద ఎత్తున ప్రజలు, ప్రతినిధులు తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు.

## మత్తుకు బానిసైతే జీవితం చిత్తు

**– దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే – డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణం అందరి బాధ్యత – పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**





**పలాస, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మత్తుకు బానిసైతే జీవితం చిత్తు అవుతుందని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని,డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణం అందరి బాధ్యత అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు చేపట్టిన అభ్యుదయం సైకిల్ యాత్ర శనివారం నాటికి పలాస కేంద్రానికి చేరుకుంది.విద్యార్థులు,యువతతో కలిసి అభ్యుదయం సైకిల్ యాత్రకు ఎమ్మెల్యే శిరీష ఘన స్వాగతం పలికారు.పలాస ఇందిరా చౌక్ నుండి శ్రీనివాస లాడ్జ,కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి మీదుగా పలాస రైల్వే గ్రౌండ్ వరకు నిర్వహించిన సైకిల్ యాత్రలో ఆమె పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో గంజాయి విచ్చలవిడిగా అందుబాటులోకి రావడంతో యువత చెడు వ్యసనాలకు బానిసై వారి భవిష్యత్తును నాశనం చేసుకునే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకున్న సంస్కరణలు మత్తు,గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన చర్యల వల్ల ఎన్నో కుటుంబాలలో వెలుగులు చూపిందని అన్నారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,లేదంటే వారితో పాటు వారి కుటుంబం కూడా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.కనుక క్రమశిక్షణతో చదివి తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.ప్రభుత్వ నిర్దేశానికి ప్రజలు సహకారం అందిస్తే మాదకద్రవ్యాలను కూకటి వేళ్ళతో పెకిలించే అవకాశం ఉంటుందని అన్నారు.డ్రగ్స్ రహిత రాష్ట్ర నిర్మాణానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత విజయవాడ దుర్గమ్మ సాక్షిగా పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు సంకల్పం యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేసారు.కాశీబుగ్గ సీఐ వై రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ భారీ ర్యాలీ కార్యక్రమానికి వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో నినాదాలు చేసారు.పలాస మండలం బొడ్డపాడు గ్రామానికి చెందిన కిక్కర ఢిల్లీ రావు బృందం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించగా తప్పెటగుళ్ళు,నాటికలు పలువురుని ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో కాశీబుగ్గ డి.ఎస్.పి షేక్ షహబాజ్ అహ్మద్,పలాస ఆర్డిఓ జీ వెంకటేష్,తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి,మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,పిఏసి ఎస్ అధ్యక్షుడు వంకల. కూర్మారావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,తెదేపా నేతలు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,డొక్కరి శంకర్,పైల చక్రధర్,మలిపెద్ది నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు



**దేవరాపల్లి, డిసెంబర్ 27, మేజంన్యూస్:** జిల్లా టిడిపి పార్టీ నూతన అధ్యక్షులుగా రెండోసారి ఎన్ని కాబడిన బత్తుల తాతయ్య బాబుకు శుభాకాంక్షలు వెల్లి వెత్తాయి. మండలానికి చెందిన టిడిపి నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, బత్తుల తాతయ్య బాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి పదవిని అలంకరించినందుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు సాలువుతో సన్మానించి అభినందనలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు చామంతులు బాలు, ఎంపీటీసీ రెడ్డి బలరాం, సెక్రటరీ దొగ్గ దేవుడు నాయుడు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు శరకాన సూర్యనారాయణ గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జున టిడిపి సీనియర్ నాయకులు సోమిరెడ్డి గోవింద, గంధం జగన్, మాజీ ఎంపిటిసి పెంటకోట అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, ఈశ్వరరావు, గుల్లిపల్లి మురళి,దీవి శంకర్, గొర్లి గోవింద తదితరులు ఉన్నారు.

## పాఠశాల స్థాయి నుంచి ఆరోగ్య సమస్యల పై అవగాహన అవసరం




**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక అనకాపల్లి టౌన్ గర్ల్స్ హై స్కూల్ ఆవరణలో శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు బాల్యం, కౌమరం, యవ్వనంలో వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు, స్త్రీ వ్యాదుల నిపుణురాలు డాక్టర్ కాండ్రేగుల పావని మాట్లాడుతూ పాఠశాల బాలికలకు ఆరోగ్య సమస్యలపై అవగాహన అవసరమని తగిన జాగ్రతలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ డి సూర్య కృష్ణ, ఉపాధ్యాయులు రామచంద్ర రావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ పాస్టర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**దేవరాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ జీనబాడు మందిరంలో యునైటెడ్ పాస్టర్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా నిస్సి మినిస్ట్రీస్ డైరెక్టర్ కాశీపురం టైటస్ గొర్లె, గ్రేస్ టైటస్ దంపతులు క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా రెవ . దేవరాజు అధ్యక్షత వహించారు. గ్రీటింగ్స్ పాస్టర్ జయరాజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకమైన ఆరాధన దైవ సేవకురాలు గ్రేస్ టైటస్ శక్తివంతమైన ఆరాధన జరిగించారు. వేలాది మంది హాజరై దేవుని వాక్యాన్ని విన్నారు ఈ కార్యక్రమములో కొంతమంది సేవకులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు, యవనస్తులతో పాటు పాస్టర్ జేమ్స్ ,లాజరస్ తిమోతి, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏం ఎస్ ఏం ఇ కాలేజ్లో విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నటువంటి మురళీకృష్ణను సస్పెండ్ చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ డిమాండ్ చేశారు**



**అచ్చుతాపురం, డీసంబర్ 27, మేజర్‌న్యూస్:** శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అచ్చుతాపురం ప్రాంతంలో ఉన్నటువంటి ఎం ఎస్ ఎం ఈ కాలేజీలో విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులకు గురు చేస్తున్న వంటి మురళీకృష్ణని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆ యొక్క కాలేజ్ జిఎం ని కలవడం జరిగింది మురళీకృష్ణ ఈ ఒక కాలేజీలో విద్యార్థుల పక్షాన ఏవిధంగా వ్యవహరిస్తున్నారు అన్న తీరుపై ఆయనకు క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం బాలాజీ మాట్లాడుతూ ఈ యొక్క ఏం ఎస్ ఏం ఇ కాలేజీలో పని చేస్తున్న వంటి మురళీకృష్ణ విద్యార్థులను అసభ్యకరంగా మాట్లాడడం అదేవిధంగా అక్కడ పనిచేస్తున్న వంటి అధ్యాపకులు కూడా విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఫీజులు చెల్లిస్తే తప్ప మీ యొక్క హాల్ టికెట్లు మీకు ఇవ్వమని పరీక్షలకు అనుమతి ఇవ్వమని బెదిరిస్తున్నారని కాలేజీలో ఎటువంటి స్పోర్ట్స్ మరియు కల్చరల్ ఈవెంట్స్ కార్యక్రమాలు ఉండవని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకులు చెప్పడం జరిగిందని చెప్పుకొచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వంటి మురళీకృష్ణ పై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది

## సిపిఎం నాయకులు అప్పలరాజును విడుదల చేయాలి లేకుంటే ఉద్యమం చేస్తాం

**- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం**



**అచ్చుతాపురం, డీసంబర్ 27, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం పూడిమడక బీచ్ దగ్గర. అఖిల్ భారత ప్రజాతంత్ర మహిళా సంఘం. ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షుల పి మాణిక్యం.. మత్స్యకార సంఘం.. చేపల తాతయ్య. మత్స్యకార గ్రామములో ఈరోజు బీచ్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. నక్కపల్లి మండలం.. రాజంపేట గ్రామములో.. బల్క్ డ్రగ్స్. పార్క్ రద్దు చేయాలని. పోరాటం చేసిన.. రైతు సంఘం సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు. ఎం అప్పల రాజు గారిని.. తప్పుడు కేసులు పెట్టి .. ఆధారాలు లేకుండా. పిడిఎఫ్ కేసు నమోదు చేయడం.. ప్రభుత్వం వైఫల్యం.. ఒక మాటతో చెప్పాలంటే.. చేతకానితనం.. సిపిఎం నాయకులకు.. ఈ ప్రభుత్వం భయపడి.. ఆధారాలు లేకుండా.. అక్రమ అరెస్టలు చేయడం.. సిగ్గుచేటుగా ఉన్నది.. ఈ దుర్మార్గాన్ని.. ఐద్వా తీవ్రంగా ఖండిస్తూ ఉంది.. పేదల కోసం రైతుల కోసం.. అనిగాన వర్గాల కోసం.. నిలబడిన నాయకుడు.. సిపిఎం నాయకులు అప్పలరాజు వెంటనే విడుదల చేయాలని లేని ఎడల.. మత్స్యకారి గ్రామాల నుంచి రైతు సంఘాల నుంచి కార్మికుల నుంచి పేదల నుంచి.. మహిళా సంఘాల వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసే అప్పలరాజు కోసం మేమందరము అరెస్ట్ అవడానికి సిద్ధంగా ఉన్నామని.. ఈ నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రమాణాలు చేస్తూ చెబుతూ ఉన్నాం.. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారి, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మీ.. జాయింట్ సెక్రెటరీ నారాయణమ్మ.. కోదండమ్మ కాసులమ్మ నాగు పైడమ్మ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఏకగ్రీవంగా ఏపీపీఆర్ మినిస్టీరియల్ అసోసియేషన్ అనకాపల్లి యూనిట్




**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం ఏపీపీఆర్ మినిస్టీరియల్ అసోసియేషన్ అనకాపల్లి యూనిట్ ఎన్నికలలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డీవీఎస్ గౌరీపతిరావు, పరిశీలకులుఆర్వీ నాగ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రెసిడెంటుగా డి.రాము ఏ.ఓ ఎంపీపీ అనకాపల్లి, వైస్ ప్రెసిడెంట్ ఎఎ ఖాన్ ఎఒ ఎంపిపి. కశింకోట, సెక్రెటరీ జీ ఎల్ నర్సింగరావు, ఆర్డబ్ల్యూఎస్ అనకాపల్లి, జాయింట్ సెక్రెటరీ ఆర్ఎస్వీ రమణ, జేఏ, జెడ్పీహెచ్ఎస్ మార్టూరు, ట్రెజరర్ టీవీఎస్వీ ప్రసాద్ కుమార్, ఏఓ ఎంపీపీ, మునగపాక, జిల్లా కౌన్సిలర్–× సీహెచ్ గణేష్, జేఏ పీఆర్ అనకాపల్లి, జిల్లా కౌన్సిలర్ –×× పీ రామ్ కుమార్, టైపిస్ట్ ఎంపీపీ, కశింకోట, ఈ ఎన్నికల ప్రక్రియకు అబ్జర్వర్లుగా ఏపీపీఆర్ మినిస్టీరియల్ జిల్లా సంఘ అధ్యక్షులు ఎస్. సత్తిబాబు, డి. గంగాధర్ రాష్ట్ర కౌన్సిలర్, ఎ.సత్యనారాయణ రాష్ట్ర కౌన్సిలర్ వ్యవహరించారు. ఎన్నికైన సంఘ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఎం అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్ట్ ను రద్దుచేసి వెంటనే విడుదల చేయాలి

**- సిపిఐ డిమాండ్**



**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** విషపూరిత బల్క్ డ్రగ్ పార్కుకు భూములు కోల్పోతున్న రైతులు జరుపుతున్న ఉద్యమానికి అండగా నిలిచారని నెపంతో అనకాపల్లి జిల్లా సిపిఎం నాయకుడు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజును అరెస్టు చేసి పీడీ యాక్ట్ నమోదు చేయడం దుర్మార్గమని సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, సిపిఐ సీనియర్ నేత వై ఎన్ భద్రం సంయుక్తంగా కూటమి ప్రభుత్వ నిరంకుసత్వ పాలనకు అడ్డం పడుతుందని తీవ్రంగా విమర్శించారు. నిరంతరం పేద, రైతుల, కార్మిక హక్కుల కోసం పనిచేస్తున్న కామ్రేడ్ అప్పలరాజుపై రౌడీ షీటర్లు, గంజాయి అక్రమ రవాణా దార్లు, డేకాయిట్ల వంటి కరుడుగట్టిన నేరస్తులపై ఉపయోగించాల్సిన పిడీ చట్టాన్ని మోపడం దురుద్దేశంతో కూడిన, కుట్రపూరిత చర్యని వారు విమర్శించారు. ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల పైన ఇలాంటి దుర్మార్గపు చట్టాలు ప్రయోగించి ఉద్యమాలను ఆపి వేయాలని చూడడం అవివేకం అన్నారు. వెంటనే అప్పలరాజుపై పెట్టిన అక్రమ పీడీ యాక్టు కేసును రద్దుచేసి వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజా ఉద్యమాలు ఉధృతం అవుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మెలియపుట్టిలో ఘనంగా వీర బాల దివస్



**మెలియాపుట్టి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీర బాల దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి, దేశ ప్రధానమంత్రి తీసుకున్న చర్యలు గూర్చి వివరించడం జరిగింది. అలాగే దేశం,ధర్మం,భారతీయ సంస్కృతి రక్షణ కోసం ప్రాణాలర్పించిన గురు గోవింద్ సింగ్ జీ చిన్న కుమారులు బాబా జోరవర్సింగ్ మరియు బాబా ఫతే సింగ్ ల త్యాగం చిరస్మరణీయం అని అన్నారు. వీర బాలల చిత్రపటాలకు నివాళులర్పించి, వారి బలిదానాన్ని స్మరించుకున్నారు. కేవలం 7, 9 ఏళ్ల ప్రాయంలోనే మొగలుల అరాచకాలను ఎదిరించి, మతం మారే ప్రసక్తే లేదని ప్రాణాలర్పించిన ఆ చిన్నారుల ధైర్యం రాబోయే తరాలకు మార్గదర్శకం అని తెలియజేశారు. 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిసెంబర్ 26ను వీర బాల దివస్ గా ప్రకటించడం ద్వారా సిక్కు పంత్ త్యాగాలకు దేశవ్యాప్త గౌరవం దక్కిందని భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంజంగి రమేష్ , భాజపా కార్యకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**విమాడుగుల, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పొందడానికి ఇంటి పరిస్థితి, ఆర్థిక పరిస్థితి తో పాటు తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యుడై ఉండాలని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శనివారం స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో మాడుగుల, చీడికాడ, మండలాలకు చెందిన పార్టీ లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేశారు. మాడుగుల మండలం నుండి 19 మందికి రూ 15, 37,318 రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే చీడికాడ మండలానికి చెందిన 5 గురుకి రూ 2,94,735రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాడుగుల, చీడికాడ, మండలాల లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో విజయవంతంగా చేసిన టిడిపి కార్యకర్తలకు 75 మందికి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రశంసా పత్రాలను అందజేశారు. వారికి సాలువాతో సన్మానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది పొందడానికి, వారి పరిస్థితి తో పాటు పార్టీ సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలని, అట్లా నీ కుటుంబ సభ్యులు ఎవరు వచ్చినా సహాయ నిది అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గ(ట్రెడ్డి శివాజీ టిడిపి పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు, టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ ఎం. కోటపాడు క్లస్టర్ మజ్జి లక్ష్మీ రావు, పార్టీ సీనియర్ కార్యకర్తలు లెక్కల కాశి బాబు, అప్పన భాస్కరరావు, పెంట కోట జగన్నాథరావు, చీడికాడ నాయకులు, పోతల రమణమ్మ, గండి ముసలి నాయుడు, బుద్దాల రమణ పల్లా శ్రీనివాసరావు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బందపల్లి ఘటనపై ఎస్ టి కమిషన్ విచారణ



**మెలియాపుట్టి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని బందపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలం క్రితం జరిగిన విద్యార్థిని పై దాడి సంఘటనలో.. పలు సంఘాలు విద్యార్థినికి న్యాయం చేయాలని సంఘాల సంఘీభావం తెలిపాయి. గిరిజన సంఘాల ఫిర్యాదుతో.. బందపల్లి ఆశ్రమ పాఠశాలను ఎస్సీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు శనివారం సందర్శించి విచారణ చేపట్టారు. విద్యార్థుల తల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీఈటి తోపాటు ఇతర ఉపాధ్యాయులతో విచారణ చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నివేదిక చైర్మన్ కు అందజేస్తామని తెలియజేశారు. అయితే ఆదివాసీ గిరిజన సంఘం తరఫున సవర వెంకటేష్ ఆయనకు వినతిపత్రం అందించి మాట్లాడుతూ ..విద్యార్థినికి న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి పిఈటిగా ఉన్న కళ్యాణిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఆయనతోపాటు గణేష్, వెంకటేష్ ,గిరిజన నాయకులు ఉన్నారు.

## పలాస ను జిల్లా కేంద్రం గా ప్రకటించాలి

### – దివ్యాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్



**పలాస, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** పలాస ను జిల్లా కేంద్రం గా వెంటనే ప్రకటించాలని దివ్యాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి భాస్కర్ కోరారు. సంఘ నాయకులతో కలిసి ఇచ్ఛాపురం పర్యటన లో భాగంగా ఆయన పలాస జిల్లా సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా)ను శనివారం కలిశారు. ఈ సందరరేగా దివ్యాంగుల సంఘం తరఫున పలాస జిల్లా ఏర్పాటుకు తాము సంపూర? మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పలాస జిల్లా ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతంలో నివసిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అవుతాయని న్యాయం, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అవుతాయని తెలిపారు. అదే విధంగా పలాస జిల్లా సాధన ఉద్యమంలో ప్రతి వర్గం,ప్రతి సంఘం భాగస్వామ్యంతో కలిసి ముందుకు సాగుతామని దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున పలాస జిల్లా సాధన కమిటీకి హామీ ఇస్తున్నట్లు భాస్కర్ స్పష్టం చేశారు.

## సబ్ జైలును పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నరేష్




**అనకాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక సబ్ జైలును శనివారం పదో అదనపు జిల్లా జడ్జ్ నరేష్ పరిశీలించారు. మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జైలును సందర్శించి నిందితులతో మాట్లాడారు. జైలుకు రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తెలిసి, తెలియక చేసిన నేరాల వలన జైలుకు వచ్చిన తర్వాత ప్రవర్తనలో మార్పు రాకపోతే పిడి యాక్ట్ ను పెడతారన్నారు. జైలు నుంచి బయటకు వెళ్ళాక సత్ప్రవర్తనతో మెలగాన్నారు. ఉచిత న్యాయ సహాయం కోరుకుంటే ఏర్పాటు చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయకులు సాయిరాం, తులసి, కే.రోజా, ఇంచార్జి సూపరిండంట్ జగన్నాథం, ఎం ఎల్ ఎస్ సి ప్రతినిధి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## హైవే ప్రమాదాల నివారణకు స్టాపర్స్ దోహదం




**అనకాపల్లి (కశింకోట), డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కశింకోట మండల పరిధిలోని జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అభినందనీయమైన చర్య తీసుకుందని కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ ఏ. స్వామి నాయుడు అన్నారు. కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై వాహనాల వేగ నియంత్రణకు ఉపయోగపడే విధంగా 25 స్పీడ్ స్టాపర్స్‌ను నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కశింకోట పోలీస్ స్టేషన్‌కు అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని స్పీడ్ స్టాపర్స్ అందించినందుకు నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ స్పీడ్ స్టాపర్స్ ద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గి ప్రజల ప్రాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా భద్రత ద ృష్ట్యా పరిశ్రమలు ఈ విధంగా పోలీస్ శాఖకు సహకారం అందించడం అభినందనీయమని సిఐ ఏ. స్వామి నాయుడు తెలిపారు.

## పాయకరావుపేటలో సిపిఐ శతాబ్ది వార్షికోత్సవాలు



**పాయకరావుపేట, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** సిపిఐ శతాబ్ది వార్షికోత్సవాలు 101 వ వ్యవస్థాపక దినోత్సవం సందరరేగా సిపిఐ ఆధ్వర్యంలోసత్యవరం,కుమారపురం,పెద్దూరులో పార్టీ జెండా లు ఆవిష్కరణ చేశారు. పాయకరావుపేట లో కామ్రేడ్ కొప్పినీడి ఆదినారాయణ శాస్త్రి పతాకాన్ని ఆవిష్కరించగా,సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రావు జగ్గారావు మరియు మండల కార్యదర్శి వెలుగుల అర్జున రావు లు మాట్లాడుతూ దున్నే వాడిదే భూమి అనే ప్రధాన నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో స్థాపించబడిందనన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని,భూసంస్కరణల అమలు కోసం, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ కోసం పోరాడిందన్నారు. రైతుకూలీలు, పారిశ్రామిక కార్మికుల సంక్షేమం కోసం, మహిళలు,విద్యార్థులు, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న నిస్వార్థ, నిష్కళంక చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ స్వంతం అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు,రమణ, ఈశ్వరావు, వీరగోవిందు, భూలోకయ్య, శివకేశవ రావు, సత్యనారాయణ, మల్లి, యేసు, నూకరాజు, నాగేశ్వరరావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నవారు.

## టెన్త్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ



**మునగపాక, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలం లో వాడ్రాపల్లి గ్రామంలో శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో వాడ్రాపల్లి జడ్పీహెచ్ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు , డి.సి.బి . ఈ, బుక్స్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల రాజేష్ ఆధ్వర్యంలో శనివారంపంపిణీ చేశారు, నియోజకవర్గ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు మంచి సూచనలు సూచించి ఈ బుక్స్ ద్వారా బా చదువుకొని మంచి ర్యాంక్స్ సంపాదించుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించి అలాగే స్కూల్ 60 లక్షల వేచించి స్కూలు కట్టిన దానికి రోడ్డు మార్గం లేకపోవడం చేత తక్షణమే రోడ్డు అవసరం ఉన్నదని తెలుసుకొని మన శాసనసభ్యులు.దృష్టికి తీసుకువెళ్తానని మాట ఇవ్వడం జరిగినది అలాగే కూటమి నాయకులు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు, టెక్కలి పరశురాం, జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి శివాజీ,ఆదారి గణేష్, గుబ్బల సత్యనారాయణ, కాండ్రేగుల రాము , ఆదారి భాస్కర రావు , కొయిలాడ పరుశురాం , పల్ల సన్యాసిరావు ,స్కూల్ మాస్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**దేవరాపల్లి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన షేక్ ఈశ్వరమ్మ కుటుంబాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు పరామర్శించారు. ప్రమాద బాధితులకు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముర్రు ఈశ్వర్ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన మండల ఉపాధ్యక్షులు ఇంటి సురేష్ నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తమరాన సూరిబాబు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ చామంతుల వెంకన్న దొర, స్కూల్ కమిటీ చైర్మన్ చామంతులు జగ్గారావు, జనసేన సీనియర్ నాయకులు గొర్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కబడ్డీ పోటీలు పోస్టర్‌ను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నర్సీపట్నంలో నిర్వహించనున్న మండల స్థాయి కబడ్డీ పోటీల కరపత్రాన్ని (పోస్టర్) ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, నర్సీపట్నంలోని వెలమవీధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, కీ.శే. రుత్తల లచ్చపాత్రుడు జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 12, 2026 నుండి 14వ తేదీ వరకు స్థానిక పోలీస్ బ్యారెక్స్ మైదానంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలలో నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు (నర్సీపట్నం, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం) చెందిన క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులుగా మొదటి బహుమతి రూ. 20,000, రెండవ బహుమతి రూ. 15,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, ఆసక్తి గల జట్లు కమిటీ సభ్యులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలమవీధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ విద్యార్థిని లను గాయపరచిన కోతి



**రావికమతం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థినిలను కోతి గాయపరిచింది శుక్రవారం హై స్కూల్ లోకి ప్రవేశించిన కోతి . ఏడవ తరగతి చదువుతున్న వేపాడ భాగ్యలక్ష్మి, పదవ తరగతి చదువుతున్న తాడి దుర్గా తేజ లను గాయపరిచింది. గడచిన పది రోజులుగా హై స్కూల్ విద్యార్థినిలను కోతి భయభ్రాంతులకు గురిచేస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. టపాసులు పేల్చి కోతిని తరలిస్తున్నామని చెప్పారు. కోతులకు భయపడి విద్యార్థినిలు పాఠశాలకు సెలవు పెడుతున్నారని వివరించారు. పది రోజుల క్రితం మండల కేంద్రం ఎస్సీ బాలికల వసతి గృహానికి చెందిన ఇరువురు విద్యార్థినిలకు కోతి గాయపరిచిన విషయం తెలిసిందే. కోతి నుంచి విద్యార్థినిలకు రక్షణ కల్పించేందుకు వసతి గృహం లోని చెట్ల కొమ్మలను పిచ్చి మొక్కలను తొలగించారు . దీంతో వసతి గృహంలోకి కోతులు రావడం మానుకున్నాయి. తాజాగా బాలికల హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ లోకి కోతులు ప్రవేశిస్తున్నాయి. వీటి నుంచి రక్షణ కల్పించాలని ఉపాధ్యాయులు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూసాల అప్పారావు పంచాయతీ సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు , ఎండిఓ మహేష్, ఎంఈఓ లింగమూర్తి లకు శనివారం వినతిపత్రం అందజేశారు.

## జనసేన ఆధ్వర్యంలో చోద్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నర్సీపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం గొలుగొండ మండలం చోద్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన క ృష?దేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే ప్రధాన ఆయుధమన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు ఇది అత్యంత కీలక దశ అని, ఈ సమయంలో సరైన మార్గదర్శకత్వం, అవసరమైన స్టడీ మెటీరియల్ అందితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యాసంబంధిత కార్యక్రమాల్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్తీర?త సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జనసేన ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతిని ద ృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సూర్యచంద్ర స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయపడటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగల్ సెల్ అలివేలు మంగ, వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు గారు స్కూల్ కమిటీ చైర్మన్ పోతల సత్తిబాబు, జనసేన నాయకులు అబ్బాయి నాయుడు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కసింకోట మండలంలో పల్లె పండుగ పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కసింకోట మండలంలో ప్రజా సమస్యల వినతులు అనకాపల్లి నియోజకవర్గం కసింకోట మండలం పల్లె పండగ 2.0 కార్యక్రమం సందర్భంగా భూమి పూజ అనంతరం తీడ, కొన్నూరుపాలెం లో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

## 1994-95 టెన్త్ క్లాస్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**మునగపాక, అక్టోబర్ 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో 1994-1995 విద్యార్థుల ఆత్మీయ కలయిక 28వ తేదీ ఆదివారం అరబు పాలెం గ్రామంలో శ్రీ ముసలి తల్లమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణం వద్ద ఘనంగా నిర్వహించడానికి ఏర్పాటు చేశారు, మండలంలో నాగులపల్లి, ఒంపోలు, గంగాదేవిపేట, మునగపాక, తిమ్మరాజుపేట, వాడ్రాపల్లి, మంగళవరపు పేట, పాటి పల్లి, కాకరపల్లి, అరబు పాలెం, మల్లవరం, తదితర గ్రామాలలో 94 95 మునగపాక హైస్కూల్లో చదువుకున్న విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా ఆత్మీయ కలయికకు హాజరుకావాలని నిర్వాహకులు పెంటకోట కమాండర్ పట్టాభి, కర్రి భాస్కరరావు, ఎల్లపు నాగేశ్వరరావు, కొయిలాడ శివాజీ, పెంటకోట గోపీనాథ్, ఎల్లపు మోహన్, బీసెట్టి లక్ష్మణరావు, గొల్లవిల్లి సత్యనారాయణ, మల్ల పరదేశి నాయుడు, వేగి కనుమ నాయుడు,దొడ్డి బుజ్జి, తదితరులు తెలిపారు.

## ఏయూ ప్రొఫెసర్ రవికి ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఘనసత్కారం



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక ఆర్ట్స్ కళాశాల కు ప్రిన్సిపల్ గా నియమితులై, బాధ్యతలు చేపట్టిన ఆచార్య జాలాది రవిని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఘనంగా అభినందించడం జరిగింది. ఈరోజు మధ్యాహ్నం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆఫీస్ వద్ద ఆయన చాంబర్ లో బోధన,బోధనేతర సిబ్బంది మరియు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ప్రతినిధులు కలిసి దుశ్శాలువుతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందరరేగా తెలుగు శాఖ విభాగాధిపతి ఆచార్య జర్ర అప్పారావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఖ్యాతి గడించిన ప్రొఫెసర్లు ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ లుగా పని చేశారని, వారిని సూర్తిగా చేసుకుని విద్యాభివృద్ధికి ఇతోదికంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆచార్య బసవయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఇటు విద్యార్థులతో అటు ఉద్యోగులతో మంచి సత్సంబంధాలు కలిగిన ఆచార్య రవి ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, ఆచార్య రవి గారితో ఉత్తరాంధ్ర విద్యార్థి సేవకు దాదాపు 20 సంవత్సరాల అనుబంధం ఉందని, సమస్యలపై పోరాటం చేసిన ప్రతిసారీ విద్యార్థుల పక్షాన నిలబడే ఆచార్య రవిని ప్రిన్సిపల్ గా నియమించడం నిజంగా అభినందినీయమని, విశ్వవిద్యాలయంలో అధిక భాగం వెనుకబడిన ప్రాంత ఉత్తరాంధ్ర విద్యార్థులు ఉంటారని, అవసరార్థం వచ్చిన ప్రతి విద్యార్థిని ఆదుకుని ఇటు విద్యార్థులు సంక్షేమం కోసం, అటు విద్యాభివృద్ధి కోసం కృషి చేయాల్సిందిగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దంతేశ్వర పట్నాయక్, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ మధు, విద్యార్థి నాయకులు రమణ, సంతోష్, సోమేశ్, సాలాపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### అక్రమ మద్యం స్వాధీనం, వాహనాల సీజ్



**పెందుర్తి, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని జె.ఎన్.ఎన్.యూ.ఆర్.ఎం. కాలనీ, నక్కక్వారీ ప్రాంతాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో పెందుర్తి పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు, సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ తమ సిబ్బందితో కలిసి ఉదయం 5:00 గంటల నుంచి 7:00 గంటల వరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇద్దరు రౌడీ షీటర్ల నివాసాలను పోలీసులు తనిఖీ చేశారు. అలాగే సరైన ధృవపత్రాలు లేని తొమ్మిది వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. అదనంగా, ఒక అనధికార బెల్ట్ షాపును గుర్తించిన పోలీసులు, నిందితుడి వద్ద నుంచి 180 ఎం.ఎల్ మద్యం బాటిళ్లు 9ను స్వాధీనం చేసుకున్నారు. ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజల భద్రతను నిర్ధారించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందరరేగా కోరారు.

# బాల్యం కేంద్రాలకు సామాజిక బాధ్యతతో సహకరించండి

### – జీవీఎంసీ అదనపు కమీషనర్ ఎస్. ఎస్. వర్మ



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ బాల్యం కేంద్రాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యతతో దాతలు సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆఫ్రికా కు చెందిన ఎన్ఆర్ఐ అనంత విద్యా సాగర్, సీఈఓ, వీ సాట్ ఇన్స్టిట్యూట్, ఘూణా వారు అందించిన 50 వేల ఆర్థిక సహకారంతో 30 బాల్యం కేంద్రాల్లో బాల బాలికలకు వేరుశనగ చిక్కీలు, నువ్వుల చిక్కీలు పంపిణీ కార్యక్రమం నిర్వహించి ,వెంకోజి పాలెం బాల్యం కేంద్రంలో బాలబాలికలకు వాటిని స్వయంగా బాల్యం ప్రాజెక్ట్ అధికారి హెచ్ శంకర్రావు, బాల్యం ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆవుపాటి మోహన్ కుమార్ లతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ మాట్లాడుతూ బాల్యం కేంద్రాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా, చలికాలంలో ఎక్కువగా వినియోగించే వేరుశనగ చిక్కీలు పిల్లలకు అధిక శక్తినిచ్చే పోషకాహారంగా గుర్తిస్తూ, వేరుశనగల్లో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు, యాంటీ–ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల పిల్లల శారీరక బలం, మేధస్సు అభివృద్ధికి ఎంతో దోహదపడతాయన్నారు. బాల్యం కేంద్రాల బాల బాలికల పోషక ఆహారానికి ఆర్థిక సహకారం అందించిన ఆఫ్రికా కు చెందిన ఎన్ఆర్ఐ అనంత విద్యా సాగర్, సీఈఓ ఇన్స్టిట్యూట్, ఘూణా వారికి అదనపు కమిషనర్ కృతజ్ఞతలను తెలిపారు. బాల్యం కేంద్రాలలో చదువుతున్న పేద మరియు అర్హత కలిగిన చిన్నారుల సమగ్ర ఆరోగ్య అభివృద్ధికి ఇటువంటి పోషకాహార కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. పిల్లల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని తీర్చిదిద్దే ఈ కార్యక్రమాలకు సామాజిక బాధ్యతతో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బాల్యం ప్రాజెక్ట్ అధికారి హెచ్. శంకరరావు మాట్లాడుతూ, జీవీఎంసీ బాల్యం ప్రాజెక్ట్ ద్వారా పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఎన్ఆర్ఐ దాత అందించిన సహకారం బాల్యం కేంద్రాలలోని చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్యం మెరుగుపడటమే లక్ష్యంగా ఈ పోషకాహార పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా –2025 బాల్యం ప్రాజెక్ట్ కి ప్రకటించిన నేషనల్ అవార్డు ను అదనపు కమీషనర్ వర్మ బాల్యం సిబ్బంది కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, బాల్యం ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ శ్రీ మోహన్ కుమార్ ఆవుపాటి, , బాల్యం కేంద్రాల సూపర్వైజర్స్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్లాప్ వాహనాలు నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరించాలి



### – అదనపు కమిషనర్ రమణమూర్తి

**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటి నుండి నిత్యం క్లాప్ వాహనాలు వ్యర్థాలను సేకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నార్త్ జోన్ 24వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులను సౌత్ జోన్ పరిధిలో కె.జి.హెచ్. వద్ద ఉన్న అన్నా కాంటీన్ ను అయా జోనల్ కమీషనర్లు రాము, మల్లయ్య నాయుడు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ క్లాప్ వాహనాల ద్వారా వ్యర్థాలను ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించాలని జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం ప్రదర్శించరాదని, వార్డులలో పారిశుధ్య కార్మికులచే రోడ్లు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి వెను వెంటనే ఆ వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కి తరలించాలన్నారు. విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులతో పనిముట్లు, యూనిఫామ్ లు అందించారా అని ఆరా తీశారు. క్లాప్ వాహనాలు రోజు ఎన్ని ట్రిప్పులు వ్యర్థాలు సేకరించి తరలిస్తున్నారని, ఒక్కొక్క క్లాప్ వాహనం పరిధిలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని క్లాప్ వాహనాల డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే వీధుల్లో ప్రతి ఇంటి నుండి ప్రతిరోజు వ్యర్థాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో డంపర్ బిన్నులు నిండి వ్యర్థాలు అధికంగా కింద పడుతున్నాయని, వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాలుగవ జోన్ పరిధిలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఫలహారం భుజిస్తున్న వారిని ఆహార నాణ్యత ఎలా ఉందని ఆరా తీయగా, ఆహారం నాణ్యత చాలా బాగుందని వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారని అదనపు కమిషనర్ తెలిపారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం నిర్వహణతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు అన్నా క్యాంటీన్ ను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించడంతోపాటు పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారి కృష్ణంరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### హోమ్ కమింగ్ లో విద్యార్థుల సందడి



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 27 మేజర్‌న్యూస్:** "హోమ్ కమింగ్" పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం గీతం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సమ్మేళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్. శ్రీభరత్ గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. గీతం విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ శ్రేణి విద్యా సంస్థగా తీర్చిదిద్దడానికి బోధనతో పాటు పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. కాలానుగుణంగా కోర్సులను మార్పుచేయడంతో పాటు అధ్యాపకులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలతో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నూతన విభాగాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అవకాశాలు పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడిరచారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ కృత్రిమమేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత కాలంలో విద్యారంగాన్ని సహితం ప్రభావితం చేస్తుందని అందుకు తగిన విధంగా నూతన విద్యావిధానాన్ని అనుసరిస్తూ గీతం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. గీతం ప్రో–వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్టూడెంట్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం పూర్వవిద్యార్థుల సంబంధాల విభాగం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు.

# పెదబయలు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరణ

## వేమ గొట్టిపాలెం గ్రామానికి చెందిన వెంకటేష్

**ఆనందపురం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేమగొట్టిపాలెం గ్రామానికి చెందిన తోమురోతు వెంకటేష్ జోన్ 1 లో 4వ ర్యాంకును సాధించారు. శిక్షణ అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సబ్ డివిజన్ పెదబయలు లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఒక మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో పుట్టిన వెంకటేష్ గిడిజాల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు అభ్యసించి స్థానిక మహోదయ కళాశాలలో ఇంటర్మీడియట్ ను పూర్తిచేసుకుని ఆపై డిగ్రీ గాయత్రి కళాశాలలో చదువుకొని . తన ఈ ప్రయాణంలో తల్లిదండ్రులు తోమురోతు రామానయుడు మరియు లక్ష్మిల కృషి ఎంతగానో ఉందని, అన్నదమ్ములు అప్పల నాయుడు పాపునాయుడు ల సహకారం మరువలేనిదని కుటుంబ సభ్యులు స్నేహితులు ఎంతగానో తోడ్పడ్డారని ఎస్సైగా నియామకమైన వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వం తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తానని పేద ప్రజలకు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.



# దువ్వాడ లో నూతన క్రైం ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ప్రారంభం...

**• సీపీ,వీఎంఆర్డీఏ కమిషనర్ చేతులు మీదగా ప్రారంభోత్సవం • ప్రజలకు అందుబాటులో ఉండేలా స్టేషన్ ఏర్పాటు చేశాం.. సీపీ**






**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ కమిషనరేట్ పరిధిలో దువ్వాడా లో నూతనంగా ఏర్పాటు చేసిన దువ్వాడ క్రైమ్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి,వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్. తేజ్ భరత్, ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా పోలీస్ స్టేషన్లను ప్రారంభించారు. దువ్వాడ రైల్వే స్టేషన్ సమీపంలోని రాజీవ్ నగర్ ఫేజ్-1 ప్రాంతంలో సుమారు 700 గజాల స్థలాన్ని వీఎంఆర్‌డీఏ అధికారులు పోలీస్ స్టేషన్ నిర్వహణకు కేటాయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, రాజీవ్ నగర్ పరిసరాలు నేరాలకు అనుకూల ప్రాంతంగా గుర్తించబడటంతో పాటు, దువ్వాడ రైల్వే స్టేషన్ అతి సమీపంలో ఉండటం వల్ల నేరస్తులపై నిఘా పెంచేందుకు ఈ నూతన పోలీస్ స్టేషన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే, స్థానిక ప్రజలకు పోలీసు సేవలు మరింత సులభంగా, త్వరితగతిన అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ సిబ్బంది రాత్రింబవళ్లు ప్రజల భద్రత కోసం ఎంతో శ్రమతో విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. తాను గతంలో డీఎస్పీగా పనిచేసిన అనుభవంతో పోలీసు శాఖపై ఉండే పని భారము, ఒత్తిడిని ప్రత్యక్షంగా తెలుసునని తెలిపారు. విశాఖ నగరం భవిష్యత్తులో మరింతగా విస్తరిస్తున్న నేపథ్యంలో నేర నియంత్రణకు పోలీస్ శాఖ విస్తరణతో పాటు ఆధునిక నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని చెప్పారు. పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన సహాయ సహకారాలను వీఎంఆర్‌డీఏ నుంచి కచ్చితంగా అందిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే, నగర పోలీస్ కమిషనర్ ప్రజా శ్రేయస్సు, నేర నియంత్రణ, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను తాను విజయవాడలో పనిచేస్తున్న సమయంలో కూడా మీడియా, పత్రికల ద్వారా గమనించానని తెలిపారు. పోలీస్ శాఖ అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. నూతన పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకువచ్చి, సిబ్బంది చక్కటి ప్రాంగణంలో విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన పోలీస్ కమిషనర్‌కు దువ్వాడ క్రైమ్ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిబ్బంది ప్రతిభకు గౌరవం....

## • 94 మంది పోలీస్ సిబ్బందికి రివార్డులు ప్రదానం

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

విశాఖ పోలీసు సిబ్బంది సంక్షేమంతో పాటు వారు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి యాన్యువల్ క్రైమ్ రివ్యూ మీటింగ్ సందర్భంగా 94 మంది పోలీసు సిబ్బందికి రివార్డులను అందజేశారు. గత నెలలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డు నుంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు ఉన్న సిబ్బందిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ రివార్డులు ప్రకటించినట్లు సీపీ తెలిపారు. నగర పోలీసు శాఖలో ప్రతి నెలా ప్రతిభావంతులైన సిబ్బందిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా విధుల్లో మరింత సమర్థత పెరిగి,అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులు, చోరీ అయిన సొత్తు ఇతర విలువైన వస్తువుల రికవరీ, నిందితుల అరెస్టులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తుల పట్టివేత, సైబర్ క్రైమ్ కేసులలో విశేష ప్రతిభ కనబరిచిన 94 మంది సిబ్బందికి ఈ రివార్డులు మంజూరు చేశారు. ఉన్నతాధికారుల సమక్షంలో స్వయంగా సీపీ తమ ప్రతిభను గుర్తించి రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఇది తమకు మరింత ప్రోత్సాహంగా నిలిచి, విధులను ఇంకా సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



# లారీ అగ్నిప్రమాదం తప్పిన పెను ప్రమాదం



**ఆనందపురం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపాలెం సిగ్నల్ వద్ద శనివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో భారీ ప్రమాదం తప్పింది మధురవాడ నుంచి ఆనందపురం వైపు వస్తున్న ఓ ట్యాంక్ లారీ ఇంజిన్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెల రేగాయి సమాచారం అందు కున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు ఈ ప్రమాదంలో లారీ పాక్షి కంగా దెబ్బతింది ప్రమాదం కారణంగా రహదారిపై నిలిచి పోయిన ట్రాఫిక్‌ను ఆనంద పురం పోలీసులు క్రమబద్ధీకరించారు ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చు కున్నారు.

## పలు రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి

# ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రణాళికలు



**విశాఖపట్నం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** రాబోయే 5 సంవత్సరాల్లో ఈ నగరాల్లో రైళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రాణాలిక రూపొందిచింది. ప్రధాన చర్యలు లో భాగంగా అదనపు ప్లాట్‌ఫారాలు, స్టేబ్లింగ్ లైన్లు, పిట్ లైన్లు, మరియు షంటింగ్ సౌకర్యాలు కల్పించడం. నగరాల్లో చుట్టుపక్కల కొత్త టెర్మినల్స్‌ను గుర్తించడం మరియు సృష్టించడం. మెగా కోచింగ్ కాంప్లెక్స్‌లతో సహా నిర్వహణ సౌకర్యాలను అభివృద్ధి చేయడం. సెక్షనల్ సామర్థ్యాన్ని పెంచడం, సిగ్నలింగ్‌ను అప్‌గ్రేడ్ చేయడం మరియు మల్టిట్రాకింగ్ చేయడం- నగరాల వారీగా ప్రణాళికలు: పూరీ రెండు అదనపు పిట్ లైన్లు నిర్మాణంలో ఉన్నాయి, కొత్త కోచింగ్ టెర్మినల్ డిపోను అభివృద్ధి చేయాలని ప్రతిపాదన భువనేశ్వర్ కొత్త భువనేశ్వర్ స్టేషన్ సెటిలైట్ కోచింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేయబడుతోంది. విశాఖపట్నం. యార్డ్ మాడిఫికేషన్ అదనపు ప్లాట్‌ఫారాలు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌తో సహా కొత్త ప్రణాళికలు పరిశీలనలో ఉన్నాయి.

**సెక్షనల్ సామర్థ్యం పెంపు:** ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్, ఫ్లైఓవర్లు, మరియు బైపాస్ ప్రాజెక్టులు చేపట్టబడుతున్నాయి. పిట్ లైన్ ఎలక్ట్రిఫికేషన్, సేఫ్టీ ఫెన్సింగ్, మరియు అదనపు లైన్ల నిర్మాణం జరుగుతోంది. 2030 నాటికి రైళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళికల ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని భావిస్తున్నట్టు రైల్వే అదికారులు ప్రాణాలి కలు రూపొందిస్తున్నారు.

## గీతా పారాయణం నిర్వహించిన సచ్చిదానంద స్వామీజీ శిష్య బృందం మరియు గీతామృతం



**అక్కయ్యపాలెం, డిసెంబర్ 27, మేజర్‌న్యూస్:** కైలాసపురం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శిష్య బృందం మరియు గీతామృతం వారి సంపూర? భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని చదివించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ వరలక్ష్మి, ఎస్ రమా సురేఖ, బి ఆది విషు?, జి శ్రీను, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు